# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :265 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి శుక్రవారం 2 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :265 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI FRI 2 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


## కూతురు రాజకీయ ఎంట్రీపై మంత్రి నారాయణ క్లారిటీ!



- తన కూతురు షరణి మేయర్‌గా పోటీ చేయదని నారాయణ స్పష్టీకరణ
- తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని వెల్లడి
- ప్రజా సేవ చేయడానికే తాను రాజకీయాల్లోకి వచ్చానన్న మంత్రి

పెన్ పవర్ డెస్క్:తన కుమార్తె షరణి రాజకీయ ప్రవేశంపై వస్తున్న వదంతులకు ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ తెరదించారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని, తన కుమార్తె మేయర్‌గా పోటీ చేస్తారంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు.తనపై ఎన్ని ఆరోపణలు వచ్చినా తాను పట్టించుకోనని మంత్రి నారాయణ అన్నారు. "కామెర్ల రోగికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది"

- మిగతా 2లో

## 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

### ఏపీ స్థానిక ఎన్నికలపై హైకోర్టు కీలక తీర్పు..




- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించే జీవోల రద్దు
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదని హైకోర్టు స్పష్టీకరణ
- ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- వార్డుల పునర్విభజన, ఇతర అంశాలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన ధర్మాసనం

- మిగతా 2లో

## లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ



- యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించిన ప్రధాని
- లక్షలాది మంది యువత ఆశయాలకు యూపీఎస్సీ ప్రతీక అని వ్యాఖ్య
- సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలను స్మరించుకున్న ప్రధాని
- భారత పైలట్ స్మిత్ ధైర్యాన్ని కొనియాడిన మోదీ

- మిగతా 2లో



## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- గత ప్రభుత్వంపై రేపల్లె సభలో చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వెంటిలేటర్‌పై పెడితే, తాము ఆక్సిజన్ అందించి కాపాడామన్న సీఎం
- అమరావతిని ఎడారి, శ్మశానం అన్నారని.. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారని ఫైర్
- బీసీల రిజర్వేషన్లకు గత ప్రభుత్వం కుట్రపూరితంగా అడ్డుపడిందని ఆరోపణ
- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నామని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా చిన్నాభిన్నం చేశారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తెలుగుదేశం పార్టీ 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, గత 'గొడ్డలి పార్టీ' ప్రభుత్వం దాన్ని 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. "దీనివల్ల దాదాపు 16,800 మంది బీసీలు పదవులు కోల్పోయారు. మేము మళ్లీ 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తే, వాళ్లే కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డారు. బీసీలపై ద్వేషంతోనే ఈ కుట్ర చేస్తున్నారు. అయినా మేం వెనకడుగు వేయం. రేపే సుప్రీంకోర్టుకు వెళుతున్నాం. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాడతాం" అని ఆయన స్పష్టం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "అప్పులు దొరక్కపోతే రాష్ట్ర ఆస్తులను తాకట్టు పెట్టారు. కనీసం మద్యపాన నిషేధం హామీని నిలబెట్టుకోకుండా, భవిష్యత్తులో 25 ఏళ్లపాటు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన దారుణమైన పరిస్థితిని సృష్టించారు. మేం అధికారంలోకి వచ్చాక ఆ అప్పుల వడ్డీ రేట్లను తగ్గించి, ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం" అని వివరించారు. ముఖ్యమంత్రి అంటే సెక్రటేరియట్‌లో కూర్చోవడం కాదని, సామాన్యుడిలా ప్రజల మధ్య ఉంటూ

- మిగతా 2లో



## నెల రోజుల్లో డీఎస్సీ 2.0

### అధికారులకు మంత్రి నారా లోకేశ్ కీలక ఆదేశాలు

- నెల రోజుల్లో డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదలకు ఆదేశం
- పదో తరగతి ఫలితాల కోసం 'మిషన్ మార్చ్' పకడ్బందీగా అమలు
- యూనివర్సిటీల్లో 1523 అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు
- స్కూల్ డ్రాపౌట్ల నివారణకు 'జీరో డ్రాప్ అవుట్ మిషన్'
- విశాఖలో ఏయూ శతాబ్ది ఉత్సవాల గుర్తుగా ప్రతిష్ఠాత్మక గ్రంథాలయం

పెన్ పవర్ డెస్క్:నెల రోజుల్లోపు డీఎస్సీ 2.0 నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ విడుదల నుంచి పోస్టింగ్ ఉత్తర్వుల జారీ వరకు ప్రతి దశలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

- మిగతా 2లో



## బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విహారయాత్రలో భాగంగా బీచ్‌కు వెళ్లిన విద్యార్థుల్లో ఎనిమిది మంది నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుణె జిల్లాలోని ఓ ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థులు, సిబ్బంది రాయ్‌గఢ్ జిల్లాలోని దివేఅగర్ బీచ్‌కు పిక్నిక్‌కు వెళ్లారు. వీరిలో 25 మంది బాలురు, 17 మంది బాలికలు, ఆరుగురు ఉపాధ్యాయులు సహా మొత్తం 48 మంది ఉన్నారు. ఈ క్రమంలోనే సముద్రంలో దిగిన ఎనిమిది మంది విద్యార్థులు నీటి

- మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు



- స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను రద్దు చేసిన హైకోర్టు
- 50 శాతం కోటా పరిమితిని దాటవద్దన్న సుప్రీం నిబంధనను గుర్తు చేసిన న్యాయస్థానం
- బీసీలను టీడీపీ, వైసీపీ మోసం చేస్తున్నాయన్న విజయసాయి

పెన్ పవర్ డెస్క్:బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలుగుదేశం, వైసీపీ నాటకాలాడుతున్నాయని, ఓట్ల కోసం బీసీలను మోసం చేస్తున్నాయని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి

- మిగతా 2లో

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

### ఎండీ, సీఈవోగా అనుప్ బగ్చీ నియామకం




- ప్రస్తుత సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో నియామకం
- అక్టోబర్ 27 నుంచి మూడేళ్ల పాటు పదవిలో కొనసాగింపు
- బగ్చీ నియామకానికి ఆమోదం తెలిపిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- గతంలో ఐసీఐసీఐ గ్రూప్‌లో కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం

- మిగతా 2లో



## ఫిల్మ్ ఛాంబర్‌లో హైడ్రామా

### ఫెడరేషన్ పెద్దలతో జానీ మాస్టర్ భార్య సుమలత వాగ్వాదం..

- ఫిల్మ్ ఛాంబర్ వద్ద సుమలత తీవ్ర వాగ్వాదం
- సమావేశంలోకి తనను అనుమతించకపోవడంపై ఆగ్రహం
- సుమలత నాయకత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేసిన ఫెడరేషన్
- అక్టోబర్ 18న డాన్సర్స్ అసోసియేషన్‌కు కొత్త ఎన్నికల ప్రకటన
- జానీ మాస్టర్‌పై సహాయ నిరాకరణ కొనసాగిస్తున్నట్లు స్పష్టీకరణ

- మిగతా 2లో

## చరిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

- పాతబస్తీలోని చారిత్రక బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు కింద ఉన్న పురాతన బావి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో హైడ్రా ఆధ్వర్యంలో పునరుద్ధరణ పనులు ప్రారంభం
- నిజాంల కాలంలో ఔషధ గుణాలున్న నీటిని అందించిన బావిగా ప్రత్యేక గుర్తింపు
- వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపకల్పన

- మిగతా 2లో



## కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి: ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్



- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహి అని ఆరోపణ
- అక్టోబర్ 2 నుంచి ముంబైలో ఆందోళనలకు పిలుపు
- పోలీసుల అనుమతి అవసరం లేదని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌పై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్టోబర్ 2 నుంచి తమ పార్టీ తలపెట్టిన ఆందోళనల నేపథ్యంలో, వ్యూహాత్మక తప్పులు చేయవద్దని ఆయన ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు. ? కావాలంటే తనను ఇప్పుడే అరెస్ట్ చేయాలని ఆయన సవాల్ విసిరారు.గురువారం ముంబైలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దీప్కే మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# లక్షలాది యువత ఆకాంక్షలకు ప్రతీక యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) వందేళ్ల ప్రస్థానం లక్షలాది మంది యువత ఆకాంక్షలకు, దేశ ప్రజల నమ్మకానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. గురువారం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూపీఎస్సీ శతాబ్ది స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్‌తో పాటు '100 ల్యాండ్‌మార్క్ జడ్జిమెంట్స్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. నిన్న జరిగిన ఒక విమాన ప్రమాద ఘటనలో అసాధారణ ధైర్య సాహసాలు ప్రదర్శించిన భారత పైలట్, కెప్టెన్ స్మిత్ మచ్చర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "నిన్న జరిగిన ఘటనలో భారత పైలట్ కెప్టెన్ స్మిత్ చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, నిబద్ధత ప్రశంసనీయం. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్లుగా, 9/11 తరహా ఘోర విషాదాన్ని ఒక భారతీయుడు అడ్డుకున్నాడు" అని మోదీ అన్నారు. స్మిత్ ఘనత మనందరికీ గర్వకారణమని, తాను ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడానని తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న స్మిత్ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని దేశ ప్రజలందరూ ప్రార్థించాలని పిలుపునిచ్చారు. యూపీఎస్సీ వందేళ్ల ప్రస్థానంపై మోదీ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంస్థ వందేళ్లు పూర్తి చేసుకోవడం కాదు, ఇది లక్షలాది యువత ఆశయాల వేడుక. ప్రతి భారతీయుడు ఈ సంస్థపై ఉంచిన అచంచల విశ్వాసానికి ఇది నిలువుటద్దం. ఈ సంస్థను ఉన్నత శిఖరాలకు చేర్చిన ప్రతి ఒక్కరికీ నా అభినందనలు" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సివిల్ సర్వీసుల చరిత్రను, మహనీయుల సేవలను మోదీ గుర్తుచేసుకున్నారు. "1920లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఆనాడు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ ఆయన సంస్కృతంలో పేపర్ రాశారని ఇక్కడి గ్యాలరీలో చూశాను. అదేవిధంగా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని నడపడంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారు. స్వతంత్ర భారతానికి అవసరమైన 'ఉక్కు చట్రాన్ని' (స్టీల్ ఫ్రేమ్) సర్దార్ పటేల్ అందించారు. ఈ సంస్థను దేశానికి ఒక ప్రధాన స్తంభంగా తీర్చిదిద్దారు" అని మోదీ వివరించారు. 1926 అక్టోబర్ 1న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌గా ప్రారంభమైన ఈ సంస్థ, శతాబ్ద కాలంలో ఎన్నో మార్పులకు లోనై స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా రూపుదిద్దుకుందని ప్రధాని గుర్తుచేశారు. గతేడాది అక్టోబర్ 1న ప్రారంభమైన శతాబ్ది ఉత్సవాలు ఈ కార్యక్రమంతో ముగిశాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగిన ఈ వేడుకల్లో వివిధ రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల చైర్మన్లు, సభ్యులు, కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు, విద్యావేత్తలు, యూపీఎస్సీ అధికారులు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో డీఎస్సీ 2.0

- మొదటి పేజీ తరువాయి

ఏపీ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను దేశం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని, ఇతర రాష్ట్రాలు మన విధానాలను అనుసరించేలా సమర్థవంతంగా పనిచేయాలని ఆయన సూచించారు.

పాఠశాల విద్యలో కీలక సంస్కరణలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. బడి మానేసే పిల్లల సమస్యపై సింగపూర్ హోంమంత్రి షణ్ముగం చేసిన సూచనలను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో 'జీరో డ్రాప్ అవుట్ మిషన్' చేపట్టాలని సూచించారు. డ్రాపౌట్ల నివారణలో సమాజంలోని పెద్దలను, స్థానిక ప్రముఖులను భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఉన్నత విద్యారంగంపై కూడా సమీక్షించిన లోకేశ్, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయిందని, డిసెంబరులో ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో రాత పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్రంలో పలు ప్రతిష్ఠాత్మక ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయని, వాటికి అవసరమైన భూమిని గుర్తించాలని మంత్రి సూచించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో విశాఖపట్నంలో పబ్లిక్ లైబ్రరీ భాగస్వామ్యంతో ఒక ప్రతిష్ఠాత్మక గ్రంథాలయాన్ని నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 125 ఆటిజం సెంటర్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కావాలంటే ఇప్పుడే నన్ను అరెస్ట్ చేసుకోండి: ఫడ్నవీస్‌కు అభిజీత్ దీప్కే సవాల్

- మొదటి పేజీ తరువాయి

జ్ఞానేశ్ కుమార్‌ను "దేశద్రోహి"గా అభివర్ణించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, ఆయన తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారని, వారంతా రోడ్లపైకి వస్తే జ్ఞానేశ్ కుమార్ బాస్‌ల రాజీనామాను కూడా ప్రజలు డిమాండ్ చేస్తారని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ప్రత్యేక సవరణ జాబితాను నిలిపివేసి, 2005 ఓటర్ల జాబితాతోనే ఎన్నికలు నిర్వహించాలని దీప్కే డిమాండ్ చేశారు. ఆందోళనకారులను మూడు రోజుల పాటు జైల్లో పెడతామన్న ఫడ్నవీస్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, "నన్ను మూడు రోజులు కాదు, మూడు నెలల పాటు జైల్లో పెట్టండి, నేను మళ్లీ మళ్లీ వీధుల్లోకి వస్తూనే ఉంటాను" అని అభిజీత్ దీప్కే ఘాటుగా బదులిచ్చారు. నిరసనలకు పోలీసుల అనుమతి అవసరం లేదని, స్వాతంత్ర్య పోరాట సమయంలో మహాత్మా గాంధీ బ్రిటిష్ వారి అనుమతి అడగలేదని గుర్తుచేశారు. "శివాజీ పార్కులో ఫడ్నవీస్ ఓట్ల కోసం సభ నిర్వహించగలిగినప్పుడు, మేమెందుకు అదే వేదికపై నిరసన తెలపకూడదు?" అని ఆయన ప్రశ్నించారు. అక్టోబర్ 4న ప్రతిపక్షాలు నిర్వహించే ఉమ్మడి ఆందోళనకు తమ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని దీప్కే ప్రకటించారు. తాను దేశవ్యాప్త పర్యటనలో ఉన్నప్పటికీ, సీజేపీ కార్యకర్తలు ముంబైలో భారీ సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. తన రూ. 30,000 విలువైన బూట్లపై వస్తున్న విమర్శలపై స్పందిస్తూ, తనకు స్తోమత ఉన్నందున వాటిని కొనుగోలు చేశానని, అదొక ఫ్యాన్ మూమెంట్ మాత్రమేనని కొట్టిపారేశారు.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్తాం

- మొదటి పేజీ తరువాయి

వారి కష్టాలు తీర్చడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు.

**అమరావతి జోలికెళితే మసైపోతారు!**

రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం ప్రాజెక్టులను గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నాశనం చేసిందని చంద్రబాబు ఆరోపించారు. "సైబరాబాద్‌ను నిర్మించిన అనుభవంతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకుంటే, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ నాటకాలకు తెరలేపారు. అమరావతిని ఎడారి, శ్మశానం అంటూ సర్వనాశనం చేశారు. కానీ రైతుల త్యాగాలు, ముక్కోటి దేవతల ఆశీస్సులతో అమరావతి నిలబడింది. ఇకపై అమరావతిని ఒక్క ఇంచు కూడా ఎవరూ కదిలించలేరు. ఆ ప్రయత్నం చేస్తే మసి అయిపోతారు" అని తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా, పోలవరం డయాఫ్రమ్ వాల్‌ను గోదావరిలో ముంచేశారని, తాము మళ్లీ దాన్ని బాగుచేసి వచ్చే ఏడాది మార్చి నాటికి ఫేజ్-1 పూర్తి చేసి కృష్ణా నదికి నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షంలో నిర్మాణాత్మక పోటీతత్వం ఉండాలి గానీ, గత ప్రభుత్వంలో కుట్రతత్వం మాత్రమే ఉందని చంద్రబాబు విమర్శించారు. "మేం పరిశ్రమలు తెస్తే, వాళ్లు పారిశ్రామికవేత్తలను తరిమికొట్టారు. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి క్యూ కడుతున్నారు. వ్యాన్‌పిక్ వంటి ప్రాజెక్టులను అవినీతితో నాశనం చేసి, ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకున్నారు. ఇప్పుడు సీబీఐ, ఈడీ కేసుల్లో ఇరుక్కున్నారు. మేం రోడ్లు వేస్తే వాళ్లు గుంతలు తవ్వారు. పట్టాదారు పాసుపుస్తకాలపై, సర్వే రాళ్లపై కూడా వాళ్ల బొమ్మలు వేసుకొని రూ.800 కోట్లు దుర్వినియోగం చేశారు" అని ఆరోపించారు. వీటన్నింటినీ సరిచేసి, భూ సమస్యలకు బ్లాక్‌చైన్ టెక్నాలజీతో శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

**పాలనలో మార్పులు, అభివృద్ధి మంత్రం**

తాము కేవలం బటన్ నొక్కి డబ్బులు పంచే ప్రభుత్వం కాదని, ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి కుటుంబాలు, బంగారు కుటుంబాల పేరిట ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' అనే మూడు సూత్రాలతో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యాన్ని ప్రజల భాగస్వామ్యంతో సాధిస్తామని చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

**మోదీ, పవన్‌తో కలిసే హామీ ఇచ్చాం!**

2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రజల వద్దకు వచ్చామని, రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తుచేశారు. ఆ నమ్మకంతోనే ప్రజలు కూటమికి 54% ఓట్లు, 94% సీట్లతో చారిత్రక విజయాన్ని అందించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని తాము బాధ్యతగా స్వీకరించామని, ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల వరకు అందరూ ప్రజలకు సేవకులే తప్ప పెత్తందారులు కాదని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మిన ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి, తన సమర్థతతో దేశ ప్రధాని స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ నిలిచారని పేర్కొన్నారు.

నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఎన్నో విజయాలు సాధిస్తోందని, ఆ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2024లో లభించిన చారిత్రక తీర్పు వెనుక ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్‌తో ఉన్న మైత్రి కీలక పాత్ర పోషించిందని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ కృష్ణప్రసాద్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 34% బీసీ రిజర్వేషన్లు రద్దు!

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 104, 1065లను రద్దు చేసింది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఈ జీవోలు ఉల్లంఘిస్తున్నాయని స్పష్టం చేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ఆదేశిస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారు, వార్డుల పునర్విభజన, ఎన్నికల వాయిదా తదితర అంశాలపై దాఖలైన పలు పిటిషన్లపై హైకోర్టు విచారణ చేపట్టింది. బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించడం వల్ల మొత్తం రిజర్వేషన్ల కోటా 50 శాతాన్ని దాటుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్లు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, రిజర్వేషన్లు 50 శాతం లోపే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ సదరు జీవోలను కొట్టివేసింది. అదే సమయంలో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం చేసింది. వార్డుల పునర్విభజన ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. 'సర్' ప్రక్రియ పూర్తయ్యాకే ఎన్నికలు జరపాలంటూ వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌తో పాటు, బీసీ జనాభా గణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలను కూడా కోర్టు కొట్టివేసింది. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సైతం తోసిపుచ్చింది. మొత్తం మీద ఎన్నికల ప్రక్రియను నిలిపివేయడానికి హైకోర్టు నిరాకరించింది. కేవలం రిజర్వేషన్ల శాతాన్ని మాత్రమే సమీక్షించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో స్థానిక పోరుకు అడ్డంకులు తొలగిపోయాయి. అయితే, ఇప్పుడు ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎలా ముందుకు వెళుతుంది? కోర్టు నిర్దేశించిన 50 శాతం పరిమితికి లోబడి కొత్త ఫార్ములాను ఎలా రూపొందిస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండటంతో ప్రభుత్వం, ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెరిగింది.

# ఫిల్మ్ ఛాంబర్‌లో హైడ్రామా: ఫెడరేషన్ పెద్దలతో జానీ మాస్టర్ భార్య సుమలత వాగ్వాదం..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మరో వివాదం రాజుకుంది. డాన్సర్స్ అసోసియేషన్‌లో నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరాయి. గురువారం హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని ఫిల్మ్ ఛాంబర్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ముఖ్య నాయకుల సమావేశం జరుగుతుండగా, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ భార్య సుమలత లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే, ఆమెను లోనికి అనుమతించకపోవడంతో ఫెడరేషన్ పెద్దలతో ఆమె తీవ్ర వాగ్వాదానికి దిగారు. డాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఎన్నికైన తనను కీలక సమావేశానికి పిలవకపోగా, కనీసం లోపలికి కూడా రానివ్వకపోవడంపై సుమలత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ నాయకులు తమ సంఘం ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారంటూ ఫిల్మ్ ఛాంబర్ బయట ఆందోళన చేపట్టడంతో అక్కడ గందరగోళం ఏర్పడింది.

ఇదిలా ఉండగా, ఇటీవల డాన్సర్స్ అసోసియేషన్‌లో తలెత్తిన వివాదాల నేపథ్యంలో సుమలత నేతృత్వంలోని కార్యవర్గాన్ని రద్దు చేస్తున్నట్లు ఫెడరేషన్ ప్రకటించింది. అంతేకాకుండా, అక్టోబర్ 18న అసోసియేషన్‌కు కొత్తగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. అయితే, ఫెడరేషన్ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయం చట్టవిరుద్ధమని, తమను కావాలనే అణచివేస్తున్నారని సుమలత వర్గం ఆరోపిస్తోంది.

మరోవైపు, ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై గతంలో విధించిన 'సహాయ నిరాకరణ' నిర్ణయాన్ని కొనసాగిస్తున్నట్లు ఫెడరేషన్ తేల్చి చెప్పింది. ఈ పరిణామాలతో డాన్సర్స్ అసోసియేషన్ వివాదం మరింత ముదురుతోంది. ఫెడరేషన్ చర్యలపై న్యాయపరంగా పోరాడతామని సుమలత, జానీ మాస్టర్ మద్దతుదారులు హెచ్చరిస్తున్నారు.

# చరిత్రకు జీవం: నిజాంలు నీళ్లు తాగిన బావికి హైడ్రా పునరుజ్జీవం

హైదరాబాద్ నగరం అంటే కేవలం కాంక్రీట్ జంగిల్ కాదు, అడుగడుగునా చారిత్రక వైభవానికి, సాంస్కృతిక వారసత్వానికి నిలువుటద్దం. ముఖ్యంగా పాతబస్తీ గల్లీల్లో తిరిగితే శతాబ్దాల నాటి కథలు మనల్ని పలకరిస్తాయి. అలాంటి ఓ అద్భుతమైన చారిత్రక కట్టడానికి ఇప్పుడు పునరుజ్జీవం లభిస్తోంది. శివరాంపల్లిలోని 356 ఏళ్ల నాటి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ఇటీవలే పునరుద్ధరించి నగరానికి ఓ మణిహారంగా అందించిన 'హైడ్రా', ఇప్పుడు అదే చెరువు కింద ఉన్న ఓ పురాతన ఊట బావికి ప్రాణం పోస్తోంది. నిజాం నవాబులు సైతం ఔషధ గుణాలున్నాయని భావించి ఈ బావి నీరు తాగినట్టు చరిత్ర చెబుతోంది. అంతటి విశిష్టత కలిగిన ఈ బావి, కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో హైడ్రా దీని పునరుద్ధరణకు శ్రీకారం చుట్టింది.

**సీఎం ఆదేశాలతో వేగంగా అడుగులు**

గత మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఆ సమయంలోనే చెరువుకు ఆనుకుని ఉన్న ఈ చారిత్రక బావి ప్రాముఖ్యతను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీని చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి, తక్షణమే బావిని పునరుద్ధరించాలని ఆదేశించారు. దీంతో హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. చెరువు అభివృద్ధి పనులను విజయవంతంగా పర్యవేక్షించిన 'విమోస్ టెక్నోక్రాట్స్' సంస్థకే ఈ బావి పునర్నిర్మాణ బాధ్యతలను కూడా అప్పగించారు. ప్రస్తుతం పనులు శరవేగంగా జరుగుతుండగా, మరో రెండు, మూడు నెలల్లో ఈ బావి పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది.

**ఘనమైన చరిత్ర.. మరుగునపడిన వైభవం**

ఒకప్పుడు వంద ఎకరాల్లో విస్తరించిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, కాలక్రమేణా కబ్జాలకు గురై కేవలం 4 ఎకరాలకు పరిమితమైంది. దీనిపై దృష్టి సారించిన హైడ్రా, హెచ్ఎండీఏ లెక్కల ప్రకారం 17 ఎకరాల భూమిని ఆక్రమణల నుంచి విడిపించి చెరువుకు జీవం పోసింది. ఈ చెరువు కింద 1.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊట బావికి కూడా అంతే ఘనమైన చరిత్ర ఉంది. మూడవ నిజాం సికందర్ జా పాలనలో (సుమారు 1770) ప్రధానమంత్రిగా ఉన్న నవాబ్ రుక్న్-ఉద్-దౌలా పేరు మీదుగా ఈ చెరువును నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. చెరువు పరిసరాల్లోని ఔషధ మొక్కల వేర్ల నుంచి ప్రవహించే నీరు, సహజ సిద్ధంగా వడపోతకు గురై ఈ బావిలోకి చేరేదని, అందువల్ల ఈ నీటికి అద్భుతమైన ఔషధ గుణాలుండేవని చరిత్రకారులు చెబుతారు. ఈ స్వచ్ఛమైన నీటిని నిజాం పాలకులు తాగేవారని, ఎడ్ల బండ్లపై సుదూర ప్రాంతాలకు, చివరకు లండన్‌కు కూడా తరలించినట్లు కథలు ప్రచారంలో ఉన్నాయి. కానీ కాలక్రమేణా ఈ బావి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త, మట్టితో నిండిపోయి తన నీటి నిల్వ సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయింది.

**వారసత్వ సంపద పరిరక్షణే లక్ష్యం**

హైడ్రా ఈ బావి పునరుద్ధరణను కేవలం ఒక కట్టడాన్ని బాగుచేయడంగా కాకుండా వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అభివృద్ధి, ప్రజా ప్రయోజనం అనే మూడు అంశాల సమన్వయంగా భావిస్తోంది. నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక సంపదను తిరిగి ప్రజలకు అందించి, భవిష్యత్ తరాలకు నగర జల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని హైడ్రా అధికారులు తెలిపారు. బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు, దాని కింద ఉన్న ఔషధ గుణాల బావి.. ఇవి హైదరాబాద్‌లోని ప్రకృతి ఆధారిత వైద్య విధానాలకు, నీటి సంరక్షణ జ్ఞానానికి నిలువెత్తు సాక్ష్యాలు. ఈ పునరుద్ధరణతో ఆనాటి వైభవాన్ని కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నం జరుగుతోంది.

# కూతురు రాజకీయ ఎంట్రీపై మంత్రి నారాయణ క్లారిటీ!

- మొదటి పేజీ తరువాయి

అంటూ తనపై విమర్శలు చేస్తున్న వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని తెలిపారు. అంతకుముందు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి నారాయణ వివరించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో వేలాది మందికి శాశ్వత నివాస ధ్రువీకరణ పట్టాలు అందించామని చెప్పారు. నెల్లూరులో ఇప్పటికే 1,450 మందికి పట్టాలు ఇచ్చామని, త్వరలోనే మరో 1,250 మందికి అందిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికల్లో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బీచ్‌లో విషాదం.. ఎనిమిది మంది విద్యార్థుల మృతి

- మొదటి పేజీ తరువాయి

లోతు, ప్రవాహాన్ని అంచనా వేయలేక కొట్టుకుపోయారు. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన సహాయక బృందాలు.. ఎనిమిది మంది మృతదేహాలను వెలికితీశాయని పోలీసులు తెలిపారు.

# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ కు కొత్త బాస్..

దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీకి నూతన సారథి రానున్నారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా అనుప్ బగ్చీని నియమిస్తున్నట్లు బ్యాంక్ బోర్డు ప్రకటించింది. ప్రస్తుత ఎండీ, సీఈవో శశిధర్ జగదీశన్ స్థానంలో ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. అనుప్ బగ్చీ నియామకంతో పాటు ఆయన వేతన ప్యాకేజీకి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అక్టోబర్ 1న ఆమోదం తెలిపింది. ఆయన 2026 అక్టోబర్ 27 నుంచి మూడేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. బగ్చీ పదవీకాలం 2029 అక్టోబర్ 26న ముగుస్తుంది. ప్రస్తుత సీఈవో శశిధర్ జగదీశన్ పదవీకాలం 2026 అక్టోబర్ 26తో ముగియనున్న నేపథ్యంలో ఈ నియామకం ఖరారైంది. ఐఐటీ కాన్పూర్, ఐఐఎం బెంగళూరు పూర్వ విద్యార్థి అయిన అనుప్ బగ్చీకి బ్యాంకింగ్, ఆర్థిక రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. గతంలో ఆయన ఐసీఐసీఐ గ్రూప్‌లో పలు కీలక పదవుల్లో పనిచేశారు. ప్రస్తుతం ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈవోగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఐసీఐసీఐ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ ఎండీ, సీఈవోగానూ ఆయన సేవలందించారు. బ్యాంకింగ్ రంగంలో అపార అనుభవం కలిగిన బగ్చీ నాయకత్వంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మరింత పురోగతి సాధిస్తుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# బీసీ రిజర్వేషన్లు: టీడీపీ, వైసీపీలపై విజయసాయి రెడ్డి తీవ్ర విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించేలా ఉన్నాయని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలను హైకోర్టు కొట్టివేసింది. ఆరు వారాల్లోగా ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ తీర్పుపై విజయసాయి రెడ్డి స్పందిస్తూ... రెండు పార్టీలు ఇదే తరహా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. "చట్టపరంగా నిలబడవని తెలిసి కూడా రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని దాటేలా ప్రభుత్వం జీవోలు ఇవ్వడం, ఆ తర్వాత దానికి వ్యతిరేకంగా వెనువెంటనే కోర్టుల్లో కేసులు వేయించడం వీరికి పరిపాటిగా మారింది" అని ఆయన ఆరోపించారు. ఈ విధంగా బీసీలను మభ్యపెట్టి, కోర్టు తీర్పులు రాగానే ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు.

# బెంగళూరు వ్యవసాయ సమ్మేళనంలో జనసేన నేత దండి నరేంద్ర

## ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై అధ్యయనం.. శ్రీకాళహస్తి రైతులకు ఉత్తమ పద్ధతుల చేరవేతే లక్ష్యం

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 01:**
రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతలను రైతులకు చేరువ చేయాలనే లక్ష్యంతో జనసేన నాయకుడు దండి నరేంద్ర బెంగళూరులో నిర్వహించిన మూడు రోజుల వ్యవసాయ మహా సమ్మేళనంలో పాల్గొన్నారు. అగ్రికాన్‌హార్టికనెక్ట్ ఇండియా ఆధ్వర్యంలో బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ సమ్మేళనాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై దండి నరేంద్ర అధ్యయనం చేశారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, పరికరాలు, నూతన విత్తన రకాలు, పూల సాగు, మల్చింగ్ పద్ధతులు, గ్రీన్‌హౌస్, పాలీహౌస్ టెక్నాలజీతో పాటు పంటల నాణ్యత, దిగుబడి పెంపు విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే వ్యవసాయ వ్యర్థ పదార్థాలను ఉపయోగించి విలువైన ఉత్పత్తులను తయారు చేసే విధానాలు, రైతులకు ఉపయోగపడే నూతన పరిష్కారాలపై నిపుణుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.
శ్రీకాళహస్తి నియోజకవర్గ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పరిచయం చేసి, వారి సాగు ఖర్చులు తగ్గిస్తూ దిగుబడి, నాణ్యత పెంచేందుకు ఉపయోగపడే సాంకేతికతలను ఆచరణలోకి తీసుకురావడమే తన లక్ష్యమని దండి నరేంద్ర తెలిపారు. బెంగళూరు సమ్మేళనంలో పొందిన పరిజ్ఞానాన్ని నియోజకవర్గ రైతులతో పంచుకుని, వారికి అందుబాటులో ఉన్న ఉత్తమ వ్యవసాయ పద్ధతులను చేరువ చేసేందుకు కృషి చేస్తానన్నారు.
ఈ సమ్మేళనంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వ్యవసాయ నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు, విద్యార్థులతో పాటు ఇటలీ, ఇంగ్లాండ్,




నెదర్లాండ్స్ తదితర దేశాలకు చెందిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులకు ఉపయోగపడే విలువైన పరిజ్ఞానాన్ని అందించిన అగ్రికాన్‌హార్టికనెక్ట్ ఇండియాకు దండి నరేంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీలకు అతీతంగా మిద్దెల హరి, సత్రవాడ ప్రవీణ్‌కు నా సంపూర్ణ మద్దతు

**వారి భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నా**
**క్రిమినల్ డిఫెన్స్ లాయర్ సాయిరాం విప్పరపల్లి**



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 01:**
పార్టీలకు అతీతంగా, వ్యక్తిగత అనుబంధంతో తన మామగారైన శ్రీ మిద్దెల హరి కి, తన సోదరుడు శ్రీ సత్రవాడ ప్రవీణ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు క్రిమినల్ డిఫెన్స్ లాయర్ సాయిరాం విప్పరపల్లి తెలిపారు.
వారి వ్యక్తిగత, సామాజిక కార్యక్రమాలకు తన వ్యక్తిగత మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో వారు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు సాయిరాం విప్పరపల్లి పేర్కొన్నారు.
రాజకీయాలకు అతీతంగా కుటుంబ అనుబంధం, ఆత్మీయతతో మిద్దెల హరి కి, సత్రవాడ ప్రవీణ్ కి నా సంపూర్ణ మద్దతు ఉంటుంది. వారి భవిష్యత్ ప్రయాణం విజయవంతం కావాలని కోరుకుంటున్నాను అని సాయిరాం విప్పరపల్లి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి

**పోలూరు గ్రామంలో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ**



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01:**
ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు . నంద్యాల మండలం పోలూరు గ్రామంలో గురువారం నాడు ప్రజా సమస్యల వినతుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ వర్గాల ప్రజలు, రైతులు తమ సమస్యలపై సమర్పించిన వినతిపత్రాలను (అర్జీలను) వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత మరియు సామూహిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు . అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీవాణి , ఎంపీడీవో సుగుణ శ్రీ, పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత , స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఏసీఎస్ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభం

**రైతులు, స్థానిక ప్రజల ఇంధన అవసరాలకు మరింత చేరువలో సేవలు**
**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**తొట్టంబేడు, పెన్ పవర్ ,అక్టోబర్ 01:**
తొట్టంబేడు మండల ప్రజలకు మరో సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. తంగేళ్లపాలెం పీఏసీఎస్ సింగిల్ విండో సహకార బ్యాంకు, హెచ్‌పీసీఎల్ భాగస్వామ్యంతో నిర్మించిన పెట్రోల్ బంక్‌ను గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ప్రారంభించారు.
తొట్టంబేడు మండలం రామచంద్రాపురం గ్రామంపిచ్చాటూరు రహదారి వద్ద ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంక్ అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు, రైతులు, వాహనదారుల ఇంధన అవసరాలు మరింత సులభంగా తీరనున్నాయి. సహకార రంగంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం మండల ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

**అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ**
ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆశీస్సులతో ఈ పెట్రోల్ బంక్ ప్రారంభమైందని నిర్వాహకులు పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవ తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి స్థానికంగా కొన్ని సమస్యలు, అభ్యంతరాలు ఎదురైనప్పటికీ, ఎమ్మెల్యే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు తగిన సూచనలు చేసి సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపారని నిర్వాహకులు తెలిపారు. అధికారులతో సమన్వయం చేసి పనులను వేగవంతం చేయడంతో పెట్రోల్ బంక్ ప్రారంభానికి నోచుకుందని పేర్కొన్నారు.

**ప్రజలకు మరింత చేరువగా సేవలు**
పెట్రోల్ బంక్ అందుబాటులోకి రావడం ద్వారా రామచంద్రాపురం పరిసర ప్రాంతాలతో పాటు తొట్టంబేడు మండలంలోని పలు గ్రామాల ప్రజలు, రైతులకు ఇంధనం కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు. సహకార రంగంలో ఏర్పాటైన ఈ కేంద్రం ప్రజలకు నిరంతర సేవలు అందించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ అమాస రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రావెళ్ల మునిరాజా నాయుడు, తంగేళ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ బీమాల




భాస్కర్ ముదిరాజ్, కాపుగున్నేరి పీఏసీఎస్ చైర్మన్ బత్తిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డా. జి. దశరథాచారి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా. ఎం. ఉమేష్ రావు, ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, గాలి మురళి నాయుడు, కయ్యూరి దిలీప్, మండల యువజన నాయకుడు బాలాజీ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, వజ్రం కిషోర్, సులేమాన్ మునిరాజా యాదవ్, మునిరత్నం, వెంకటాచలం, బ్యాంకు సీఈఓ చిరంజీవి రెడ్డి తదితర ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నమో వనం పథకం కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో స్థల పరిశీలన చేసిన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 1**
నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నమో వనం (నమో వనం ) పథకం అమలుకు ప్రతిపాదించిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ డి.ఎఫ్. ఓ మల్లీశ్వరి, ఆర్డీఓ విశ్వనాథం, అర్బన్ తహసీల్దార్ శ్రీనివాసులు తో కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నమో వనం పథకం కోసం



గుర్తించిన స్థలాన్ని పరిశీలించారు. పథకం అమలుకు అవసరమైన స్థల పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, మొక్కల పెంపకం మరియు సంబంధిత ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. నమో వనం పథకం ద్వారా పచ్చదనం పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజల్లో మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

# పెన్ పవర్ రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# బీసీ రిజర్వేషన్లపై వైసీపీది గొడ్డలి పోటు!

**34 శాతం రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపణ**
**బీసీల రాజకీయ సాధికారతను అడ్డుకోవాలనుకుంటే సహించేది లేదు: డా.యం.ఉమేష్ రావు**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 01:**
బీసీ వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోలు చారిత్రాత్మక నిర్ణయమని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అన్నారు. అయితే బీసీలకు దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యాన్ని అడ్డుకునేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.
బుధవారం శ్రీకాళహస్తిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అణగారిన, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవోలు 105, 1065 బీసీ రాజకీయ సాధికారతకు కీలక అడుగులని పేర్కొన్నారు. ఈ రిజర్వేషన్లతో బీసీలు కేవలం రాజకీయ వ్యవస్థకు మద్దతు ఇచ్చే స్థాయి నుంచి నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదిగే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు.

**బీసీల రిజర్వేషన్ల కోసం న్యాయపోరాటం**
బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేయించడం దుర్మార్గమైన చర్యగా డా.ఉమేష్ రావు విమర్శించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీలకు న్యాయపరంగా దక్కాల్సిన 34 శాతం రిజర్వేషన్ల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

**బీసీ నాయకత్వాన్ని అణచివేశారని ఆరోపణ**
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాలపై తగిన స్థాయిలో స్పందించలేదని ఉమేష్ రావు ఆరోపించారు. గతంలో సరైన చట్టపరమైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్ల



బీసీ రిజర్వేషన్లు 24 శాతానికి పరిమితమై, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 వేల మంది బీసీలు సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్, ఛైర్మన్, మేయర్ వంటి పదవులకు దూరమయ్యారని పేర్కొన్నారు.
బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలైతే రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని అన్నారు. బీసీల హక్కులను కాపాడేందుకు టీడీపీ న్యాయపోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

**“బీసీల హక్కులను అడ్డుకుంటే ప్రజాక్షేత్రంలో సమాధానం”**
బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లను అడ్డుకునేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరిగినా వాటిని ప్రజలకు వివరిస్తామని ఉమేష్ రావు అన్నారు. బీసీ వర్గాల రాజకీయ ఎదుగుదలకు అడ్డంకులు సృష్టించే ప్రయత్నాలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొంటామని తెలిపారు.
ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం పీఏసీఎస్ చైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండల ప్రధాన కార్యదర్శి చిల్లకూరు మణి, ఎస్సీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు కయ్యూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# పోలూరులో ఘనంగా ‘పల్లె పండుగ 3.0’ - సీసీ రోడ్లశంకుస్థాపన, మినీ గోకులం షెడ్లను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01:**
గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు . గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం మరియు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) సంయుక్త ఆధ్వర్యంలో ‘పల్లె పండుగ 3.0’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు.
మినీ గోకులం షెడ్ల ప్రారంభం: ‘వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవికా మిషన్ గ్రామీణ్’ (వీబీ – జిఆర్ఏఎం జి ) పథకంలో భాగంగా గ్రామంలో నిర్మించిన మినీ గోకులం షెడ్లను మంత్రి ఫరూక్ ప్రారంభించారు. పాడి రైతుల సంక్షేమానికి, పశువుల సంరక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు.
నూతన సీసీ రోడ్లు, కాలువలకు శంకుస్థాపన: గ్రామంలో అంతర్గత రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నూతనంగా నిర్మించనున్న




సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు మంత్రి ఫరూక్ శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ప్రతి గ్రామాన్ని స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నాణ్యతతో కూడిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు, సచివాలయ సిబ్బంది , స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లి హార్టికల్చర్ హబ్ శంకుస్థాపనకు పీలేరు నుంచి భారీగా తరలిరావాలి

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరయ్యే సభను విజయవంతం చేయాలి**
**పీలేరులో విస్తృత స్థాయి సమావేశంలో టీడీపీ నేతల పిలుపు**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్,అక్టోబర్ 01:**
మదనపల్లిలో అక్టోబర్ 2న జరగనున్న హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గం నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం పీలేరులో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం, జన సమీకరణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు మాసారపు సుబ్బయ్య, పీలేరు స్పెషల్ అబ్జర్వర్ రెడ్డప్ప శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం. సూర్య ప్రకాష్ రావు తదితరులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ హాజరుకానున్న మదనపల్లి హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన



కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరుగుతోందన్నారు. పీలేరు నియోజకవర్గం నుంచి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సభకు జన సమీకరణ, ప్రయాణ ఏర్పాట్లు తదితర అంశాలపై నాయకులు, మండల అధ్యక్షులు, పార్టీ శ్రేణులతో చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీగా ప్రజలను తరలించాలని సూచించారు.
ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐలు 13వ మహాసభలను జయప్రదం చేయండి

**ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణతో పాటు న్యాయవాదుల హక్కుల కోసం గళమెత్తాలి న్యాయవాది కాకి చిన్న అంకయ్య**



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 01:**
ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ (ఐలు) 13వ మహాసభలను విజయవంతం చేయాలని ఐలు నేత, న్యాయవాది కాకి చిన్న అంకయ్య పిలుపునిచ్చారు. ఈ నెల 3, 4 తేదీల్లో నెల్లూరు పట్టణంలోని కస్తూరిబా కళాక్షేత్రంలో ఐలు మహాసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు..

ప్రజాస్వామ్య పరిరక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ, న్యాయవాదుల రక్షణ చట్టం అమలు, రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 'లా నేస్తం' నిధుల విడుదల, న్యాయవాదులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యలపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్లు వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతోందని, న్యాయవాదులపై భౌతిక దాడులు పెరుగుతున్నాయని కాకి చిన్న అంకయ్య ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవ్యవస్థకు కీలకమైన న్యాయవాదుల భద్రత, సంక్షేమం కోసం ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

న్యాయవాదుల హక్కులు, సంక్షేమం, రక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# విద్యతోనే పేదరికానికి చరమగీతం

**నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు విద్యాసామాగ్రితో భరోసా 10 ఏళ్లుగా విద్యా సేవలకు అంకితమైన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు**



**ఏర్పేడు,పెన్ పవర్,అక్టోబర్ 01:**
పేదరిక నిర్మూలనకు విద్యే అత్యంత శక్తివంతమైన మార్గమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదన్నదే తన జీవిత లక్ష్యమని ప్రముఖ సంఘ సేవకులు, విద్యాదాత డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు.

ఏర్పేడు మండలంలోని కుప్పయ్య కండ్రిగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు గురువారం ఆయన ఈ విద్యా సంవత్సరానికి అవసరమైన నోట్ పుస్తకాలు, స్టేషనరీతో కూడిన విద్యాసామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ.. విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా సమాజంలో మార్పు, సమానత్వానికి పునాది అని పేర్కొన్నారు. పేదరికాన్ని జయించేందుకు చదువు అత్యంత బలమైన ఆయుధమని, విద్య ద్వారా విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

10 ఏళ్లుగా నిరంతర విద్యా సేవలు

గత 10 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తూ వస్తున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల పరిధిలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రి, ఇతర సహాయాన్ని అందిస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలవడం తనకు ఎంతో సంతృప్తినిస్తోందని చెప్పారు.

"ఒక విద్యార్థికి అందించే చిన్న సహాయం కూడా అతని భవిష్యత్తును మార్చే గొప్ప అవకాశంగా మారుతుంది. పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదువును మధ్యలో ఆపకూడదు" అనే సేవా సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలిచిన సేవ

ఏడాది మొత్తానికి సరిపడే విద్యాసామాగ్రిని అందించి విద్యార్థుల చదువుకు అండగా నిలిచిన డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబుకు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన చేస్తున్న విద్యా సేవలను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది దాతలకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయకుమార్, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ తేజశ్రీ, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనమే భవిష్యత్‌కు బాట విద్యార్థుల్లో పర్యావరణ స్ఫూర్తి

## పాఠశాలలో మొక్కలు నాటిన బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది నూతన బీరువా వితరణ





**ఏర్పేడు, పెన్ పవర్, అక్టోబరు 1:**
పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో ఏర్పేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు, ఉపాధ్యాయులు తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని బ్యాంకు సిబ్బంది పేర్కొన్నారు.

అదేవిధంగా పాఠశాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాళహస్తి శాఖ ఆధ్వర్యంలో తమ నిధులతో నూతన బీరువాను పాఠశాలకు వితరణ చేశారు. పాఠశాల విద్యా వాతావరణానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా బ్యాంకు అందించిన సహకారాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక బాధ్యతలో భాగంగా బ్యాంకు చేపట్టిన కార్యక్రమం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునిలక్ష్మి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునిలక్ష్మి, బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీకాళహస్తి శాఖ మేనేజర్ నరసింహారెడ్డి, బ్యాంకు అధికారి అనిల్ బాబు, సహాయ మేనేజర్ కె. శ్రీనివాసులు, సతీష్ కుమార్, బ్యాంకు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేలవేడు అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసోత్సవం

## పోషకాహారంపై గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవగాహన

**శ్రీకాళహస్తి రూరల్,పెన్ పవర్,అక్టోబర్ 01:**
శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని వేలవేడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, హెచ్ఎం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. సమయానికి సమతుల్య ఆహారం తీసుకోవడం, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలను వివరించారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు రాగిజావ, సోన బియ్యం, బెల్లం తదితర పోషక పదార్థాల వినియోగం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

కార్యక్రమంలో భాగంగా నెలకం కృష్ణారెడ్డి అంగన్‌వాడీ కేంద్రానికి పాలు, మజ్జిగ, బెల్లం, బొరుగు, ఇండోర్ ఆట వస్తువులను విరాళంగా అందజేశారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణతో పాటు వారి మానసిక వికాసానికి ఇటువంటి సహకారం ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



# చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్య అందేలా చర్యలు

## పోలూరు అంగన్వాడీ కేంద్రం-1ను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 1**
అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరిరక్షణ సేవలు సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం నంద్యాల మండలం పోలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం-1ను జిల్లా కలెక్టర్ సందర్శించి, కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు. చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, ఆటలు, ఆహారపు అలవాట్లు, ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల అభ్యసన సామర్థ్యం, చురుకుదనాన్ని పరిశీలిస్తూ వారితో సరదాగా మాట్లాడారు.

అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం, ఆరోగ్య సేవలపై సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల హాజరు, బరువు, ఎత్తు, ఆరోగ్య పరిస్థితులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారికి అవసరమైన పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం నిర్ణీత ప్రమాణాల మేరకు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని అంగన్వాడీ సిబ్బందిని ఆదేశించారు.



చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు బాల్యదశ నుంచే విద్య, పోషణ, ఆరోగ్యం, సృజనాత్మక అభ్యసనకు అనుకూలమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రంలోని పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, పరిసరాల పారిశుధ్యం, మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించారు. కేంద్రాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, సురక్షితంగా, చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

# దేహం దూరమైనా దివ్య సందేశం శాశ్వతం

## కల్కి భగవాన్‌కు కొట్టే సాయి ప్రసాద్ ఘన నివాళి

**ఆధ్యాత్మిక చైతన్యం, మానవతా విలువలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం**



**వరదయ్యపాళెం,పెన్ పవర్,అక్టోబర్ 01:**
ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, 'వన్నెస్' (ఒన్నెస్ ) సంస్థ వ్యవస్థాపకులు కల్కి భగవాన్ (శ్రీ గురుదేవులు) మహాసమాధి చెందడం పట్ల శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

వరదయ్యపాళెంలోని 'ఏకం' (ఒన్నెస్ ) క్షేత్రంలో భక్తులు, ప్రముఖుల సందర్శనార్థం ఉంచిన కల్కి భగవాన్ పార్థివ దేహాన్ని కొట్టే సాయి ప్రసాద్ దర్శించుకుని పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన కల్కి భగవాన్ ఆధ్యాత్మిక సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.

"పార్థివ దేహం నశించినాడ పరమార్థ బోధనలు శాశ్వతం"

ఆధ్యాత్మిక చైతన్యం, మానవతా విలువలు, ప్రేమ, శాంతి, ఆత్మజ్ఞానం వంటి సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కల్కి భగవాన్ చేసిన కృషి చిరస్మరణీయమని కొట్టే సాయి ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన బోధనలు, సేవా కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు.

"కల్కి భగవాన్ దేహత్యాగం ఆధ్యాత్మిక ప్రపంచానికి తీరని లోటు. ఆయన అందించిన ఆధ్యాత్మిక బోధనలు, మానవతా సందేశాలు, శాంతి మార్గం ఎన్నటికీ చెరిగిపోవు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు, భక్తులు, అనుచరులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను" అని కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గరికపాటి చంద్రశేఖర్, పి. హరికృష్ణ కూడా కల్కి భగవాన్ పార్థివ దేహాన్ని దర్శించుకుని పుష్పాంజలి ఘటించారు. కల్కి భగవాన్ ఆధ్యాత్మిక సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ముక్కంటి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి కృపతో కల్కి భగవాన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులు, భక్తులు, ఆధ్యాత్మిక సాధకులకు మనోధైర్యం ప్రసాదించాలని వారు ప్రార్థించారు.

# నంద్యాల మండలం పోలూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ

## చేసిన మంత్రి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01**
నంద్యాల మండలం పోలూరు గ్రామంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ...

ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అక్టోబర్ 1 వ తేదీన నంద్యాల మండలం పోలూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో పోలూరు గ్రామ టిడిపి నాయకులు పైరెడ్డి జోజీ రెడ్డి, జయ చంద్రారెడ్డి , కిరణ్ కుమార్ రెడ్డి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, అర్ఫాత్ బాషా, అబ్దుల్లా, రామిరెడ్డి , హుస్సేన్ బాషా, అలీ అక్బర్ , ఖాదర్ బాషా, రాజా రెడ్డి , అర్షద్ బాషా, భూపాల్ రెడ్డి, అరుణ, సునీత మరియు ఎమ్మార్వో శ్రీవాణి, ఎంపీడీవో సుగుణ శ్రీ , అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ సంక్షేమ పథకాలే అండ

**- 88వ బూత్‌లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ల పంపిణీ**
**- ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం**





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబరు 1:**
ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఐదో వార్డు పరిధిలోని 88వ బూత్‌లో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా కార్యక్రమాల గురించి వివరించారు. పెన్షన్ ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నెలవారీ ఆర్థిక భరోసా లభిస్తోందని పేర్కొన్నారు.

"సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరాలిడ ఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రభుత్వం అండగా నిలవాలి" అని కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నారు. లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, పెన్షన్ పంపిణీ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పెన్షన్ తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, నెలవారీ ఖర్చులకు ఆర్థిక సహాయంగా నిలుస్తోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఎల్వోతో పాటు శ్రీకాళహస్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీబాబు పాల్గొన్నారు.

# వార్డులు పెంచారు.. వసతులు లేవు-సమస్యలు పరిష్కరించాలి: సీపీఐ



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01**
నంద్యాల పట్టణంలో వార్డుల సంఖ్యను 42 నుంచి 52కు పెంచినా మౌలిక వసతులు మాత్రం మెరుగుపడలేదని సీపీఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ విమర్శించారు. సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కాలువల్లో పూడిక తొలగించక మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, దోమలు, వీధి కుక్కల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. పైపులైన్ల కోసం రోడ్లు తవ్వి తిరిగి మరమ్మతులు చేయకపోవడంతో గుంతలు ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు.వార్డుల్లో మౌలిక వసతులు కల్పించి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ పట్టణ సమితి డిమాండ్ చేసింది. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి. నాగరాముడు, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు డి. శ్రీనివాసులు, మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతులు పార్టీలకు అతీతంగా తమ సత్తాను చాటుకోవాల్సిన అవసరం ఆసన్నమైందని

## దీనికి రైతులంతా కలిసి రావాలని భారతీయ కిసాన్ సంఘ్ పిలుపునిస్తుంది. రాష్ట్ర కార్యదర్శి పాదర్తి. రాజారెడ్డి



**నాయుడుపేట, పెన్ పవర్, అక్టోబర్ శ1**

తిరుపతి జిల్లా, భారతీయ కిసాన్ సంఘ్ సమావేశము నాయుడుపేటలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఇండ్ల శశి కిరణ్ అధ్యక్షతన గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి పాదర్తి రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగము తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుందని గత కొంతకాలంగా భారతీయ కిసాన్ సంఘ్ అనేక సమస్యలను ప్రభుత్వం, దృష్టికి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి పలుసార్లు తీసుకుని వెళ్లడంతో పాటు వివిధ రూపాలలో తమ నిరసనను, ధర్నా కార్యక్రమాలను నిర్వహించినప్పటికీ ప్రభుత్వముచర్యలు తీసుకోకపోవడంతో తాము తప్పనిసరి పరిస్థితుల్లో చలో విజయవాడ కార్యక్రమానికి ఈనెల 6వ తేదీన పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు.రాష్ట్రంలో అనేక సమస్యలు ముఖ్యంగా గత నాలుగు సీజన్లో నుండి ప్రధానమంత్రి పసల బీమా పథకం కింద రాష్ట్రంలోని ఏ ఒక్క రైతుకు కూడా ఒక్క పైసా రైతు ఖాతాలో పరిహారం జమ కాలేదు. దీనివలన రైతులకు పంటల బీమా పథకం అమలు మీద ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతుల నమ్మకాన్ని పోగొట్టుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా వచ్చిన తుఫాన్లు, వరదలు మరియు అధిక వర్షాలు వల్ల దెబ్బతిన్న పంటలకు భూమి కోతలు, ఇసుక, మేటలకు




నష్టపరిహారం గాని, ఇన్పుట్ సబ్సిడీ గానీ అందించలేదు. రైతులకు తాము ఏదో చేసేస్తున్నామని మభ్య పెట్టడం తప్ప రైతులకు ఈ విషయంలో ఎలాంటి ప్రయోజనం కల్పించలేదు ఇకనైనా ప్రభుత్వము వెంటనే చొరవ తీసుకుని రైతులు రావలసిన పంటల బీమా పథకం పరిహారంతో పాటు ఇన్పుట్ సబ్సిడీ, నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేస్తునది ఆయన పేరుకొన్నారు.దిత్వా తుపానికి 250 కోట్లు విడుదల చేస్తున్నట్లు జీవో ఇస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రైతులు ఎవరికీ తమ ఖాతాల్లో జమ కాలేదని ఇలాంటి కంటి తడుపు చర్యలను ప్రభుత్వం మానుకుని రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని అయన అన్నారు . రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా మార్కెట్ యార్డులన్నీ రైతులకు ఉపయోగపడలేదు దుస్థితిలో ఉన్నాయి మార్కెట్ యార్డులు ప్రైవేటు వ్యాపారస్తులకు స్థలాలు పార్టీ కార్యాలయాలకు ఇవ్వడం జరుగుతుంది. ఇలాంటి చర్యలు వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుంది రాష్ట్రంలో ఉన్న మార్కెట్ యార్డ్ లన్నింటినీ పక్షాలన చేసి రైతులకు ఉపయోగ పడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అయన అభిప్రాయపడరు . అనేక నగరాలలో మురుగునీరు కలవడం వల్ల నదులు సాగునీటి కాలవలు మురికిగా మారుతున్నాయి. కలవాలా నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో సాగునీరు తాగునీరు విషతుల్యం అవుతున్నాయి దీనివల్ల పంటలు దెబ్బతినడమే కాకుండా ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి ప్రభుత్వ ఈ విషయంలో శాశ్వత పరిష్కారానికి తగు శ్రద్ధ చూపాలని ప్రభుత్వాన్ని అనేకసార్లు భారతీయ కిసాన్ సంఘ్ కోరడం జరిగింది. అలాగే ఇసుక తవ్వకాలు చట్ట ని బంధనలకు వ్యతిరేకంగా తవ్వడం వలన భూమి నీటి నిలువ సామర్థ్యం కోల్పోతుందని తీర ప్రాంత భూముల కోతకు గురవుతున్నాయని సాగు తాగునీటి సమస్యలకు కారణమవుతున్నాయని వెంటనే ఇసుక అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని పలుసార్లు కలెక్టర్లు దృష్టికి తీసుకుని వచ్చినప్పటికీ ప్రయోజనం లేదని, తిరుపతి జిల్లాలో కె వి బి పురం మండలంలో రాయల చెరువుకు గండిపడి రైతులు నష్టపోతే రైతులకు పరిహారం ఇస్తున్నట్టు జీవో విడుదల చేస్తున్నట్లు ప్రకటన చేశారు తప్ప వారి ఖాతాలో ఇప్పటివరకు నయా పైసా జమకాలేదు ఇలాంటి జిమ్మిక్కులు చేయడం ప్రభుత్వ అధికారులు, పాలకులు మానుకుని రైతులను మభ్యపెట్టే విధానాలు అవలంబించకుండా రైతులకు ప్రయోజనం కలిగించే చర్యలు తీసుకోవాలని భారతీయ కిసాన్ సంఘ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది . ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకుంటే ఈనెల 6వ తేదీన పెద్ద ఎత్తున విజయవాడలో నిరసన కార్యక్రమం నిర్వహించి రైతాంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించే అంతవరకు రైతులకు అండగా నిలబడతామని భారతీయ కిసాన్ సంఘ్ రైతులకు హామీ ఇస్తుంది.అయితే రైతులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి రైతుల ఐక్యతను చాటు వలసిన అవసరం ఉంది లేకుంటే రైతుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంటాయి. కాబట్టి రైతుల ఆలోచించాల్సినటువంటి అవసరం ఆసన్నమైందని భారతీయ కిసాన్ సంఘ్ అభిప్రాయపడుతుందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శశికిరణ్, స్టేట్ లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆనం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

## తిరుపతి ఎఫ్ఆర్టీఐ జోనల్ కార్యాలయంలో ప్రతినిధులకు ఐడీ కార్డుల పంపిణీ

**తిరుపతి, పెన్ పవర్, అక్టోబరు 01:**

ప్రజలకు సమాచార హక్కు చట్టం, మానవ హక్కులు, లోకాయుక్త వ్యవస్థతో పాటు చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలని ఫోరం ఫర్ ఆర్టీఐ (ఎఫ్ఆర్టీఐ) ప్రతినిధులు పిలుపునిచ్చారు.

తిరుపతిలోని ఎఫ్ఆర్టీఐ రాయలసీమ జోనల్ కార్యాలయంలో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు.

ఎఫ్ఆర్టీఐ వ్యవస్థాపకులు, జాతీయ గౌరవ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్, జాతీయ అధ్యక్షులు మట్టా ప్రసాద్ సూచనల మేరకు రాయలసీమ జోనల్ కార్యాలయంలో జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల అజయ్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఎఫ్ఆర్టీఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డి.సి.ఎస్. రాయల్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా ఆర్టీఐ చట్టంలోని మొదటి, రెండో అప్పీళ్ల ప్రక్రియ, లోకాయుక్త, మానవ హక్కుల చట్టాలు తదితర అంశాలపై ప్రతినిధులకు అవగాహన కల్పించారు. జిల్లా, పట్టణ, మండల, గ్రామీణ స్థాయిలో ప్రజలకు తమ హక్కులు, విధులు, చట్టాలపై అవగాహన పెంచేందుకు సమావేశాలు నిర్వహించడంతో పాటు మినీ బుక్స్, వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరువ చేయాలని సూచించారు.

హక్కులపై అవగాహనే ప్రజాస్వామ్యానికి బలం

ప్రజలకు తమ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించడం ప్రతి సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి కర్తవ్యమని సమావేశంలో పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించారు.

అనంతరం జాతీయ కమిటీ నేత కుప్పాల అజయ్ ప్రసన్నకుమార్ చేతుల మీదుగా సీనియర్ కమిటీ నాయకులు, నూతన యాక్టివ్ సభ్యులకు ఫోరం ఫర్ ఆర్టీఐ ఐడీ కార్డులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎఫ్ఆర్టీఐ అధ్యక్షుడు జి. వేణుగోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు జి. సూర్యకుమారి, డిస్ట్రిక్ట్ ఉమెన్ వింగ్



వర్కింగ్ ప్రెసిడెంట్ యు. జయలక్ష్మి, తిరుమల అధ్యక్షుడు పి. నాగరాజు రాయల్, తిరుపతి పట్టణ కమిటీ అధ్యక్షుడు గుండాల వేణునాయుడు, ఉప కార్యదర్శి పి. బాబురెడ్డి, సీనియర్ మహిళా కమిటీ సభ్యురాలు పి. పుణ్యవతి, నగర కమిటీ ఎం. శివ, సీనియర్ ఎంప్లాయీ పట్టణ కమిటీ నాయకుడు టి. శ్రీనివాసులు, నగర కమిటీ కార్యదర్శి బాసికర్ల రఘు, తిరుపతి పట్టణ కమిటీ సీనియర్ నాయకులు ఈ. గురుస్వామి, కిరణ్, మనీశ్వర్, దాము, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంట మసీదు దారి సమస్యకు శాశ్వత పరిష్కారం

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చొరవతో ఏళ్ల నాటి సమస్యకు ముగింపు**

**హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ సోదరులు.. ఎమ్మెల్యేకు ఘన సన్మానం**

**రేణిగుంట, పెన్ పవర్, అక్టోబరు 01:**

రేణిగుంట పట్టణంలోని మసీదుకు సరైన రహదారి లేక ఏళ్ల తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న మైనారిటీ సోదరుల సమస్యకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో పరిష్కారం లభించింది. మసీదుకు రాకపోకలకు అనుకూలంగా రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టడంతో స్థానిక మైనారిటీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

**ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం**

రేణిగుంట పట్టణంలోని మసీదుకు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో నమాజ్‌కు వచ్చే వృద్ధులు, చిన్నారులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారి పరిస్థితి మరింత దుర్భరంగా మారడంతో సమస్యను పలుమార్లు



అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించలేదు.

**ఎమ్మెల్యే దృష్టికి సమస్య**

ఈ సమస్యను రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో స్థానిక మైనారిటీ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత వర్గాలతో సమన్వయం చేసి రహదారి ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**రహదారి ఏర్పాటుతో హర్షం**

మహబూబ్ బాషా ఆధ్వర్యంలో స్థల పరిశీలన, అవసరమైన చర్యలు చేపట్టి మసీదుకు రాకపోకలకు మార్గం సుగమం చేశారు. ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానిక మైనారిటీ సోదరుల్లో ఆనందం నెలకొంది.

**ఎమ్మెల్యేకు ఘన సన్మానం**

రహదారి ఏర్పాటు కావడంతో హర్షం వ్యక్తం చేసిన మైనారిటీ సోదరులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి తమ చిరకాల సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు, వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో 15 మంది విద్య కమిటీ సభ్యులు

## అత్యధిక మెజారిటీతో గెలుపొందారు

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్**

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో బుచ్చిరెడ్డిపాలెంరూరల్ మండలం దామరమడుగు గ్రామానికి తెలుగుదేశం పార్టీ బలపరిచిన 15 మంది విద్యా కమిటీ సభ్యులు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు. చైర్మన్గా షేక్ మనోహర్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా పాఠశాలకు విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ఆర్వో సిస్టం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. వెంకటేశ్వరరావు స్థానిక తెలుగుదేశం నాయకులు బెజవాడ జగదీష్, కెవి శేషయ్య, కర్ణ శేషు కుమార్



మట్టిపల్లి చంద్రమోహన్, మైనారిటీ నాయకులు బదురుద్దీన్ సయ్యద్ మస్తాన్ తదితర నాయకులు పాల్గొన్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి



ప్రశాంతి రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామంలో జరిగిన అభివృద్ధికి అందరూ మద్దతుగా నిలిచి ఏకగ్రీవ గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ప్రతి నెల మొదటి తారీఖున అవ్వతాతలను కన్నకొడుకులా

## ఆదుకుంటున్న చంద్రన్న ప్రభుత్వం: ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 02**

నంద్యాల పట్టణంలోని వీసీ కాలనీదేవనగర్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్ల మొత్తాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేయలేని పనిని చంద్రన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే అమలు చేసి, అవ్వతాతలకు కన్నకొడుకులా అండగా నిలిచిందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పెంచిన పెన్షన్ల ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.

అదే విధంగా వైసీపీ నాయకులు ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడకుండా తెలుగుదేశం పార్టీపై అసత్య ప్రచారాలు, రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. అయితే ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించనున్నారని ఫిరోజ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శిరివెళ్ల నూతన సీఐగా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

**శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత.. ప్రజలకు అందుబాటులో ఉంటా:సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01**

నంద్యాల జిల్లా శిరివెళ్ల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా ఎనమల ప్రవీణ్ కుమార్ రెడ్డి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.

శిరివెళ్ల గతంలో ఆయన పత్తికొండలో సీఐగా,మహానందికర్నూలు ప్రాంతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన అనుభవంతో శిరివెళ్ల సీఐగా బాధ్యతలు చేపట్టారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి పోలీసు సిబ్బందితో సమావేశమై శిరివెళ్ల సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితి, పెండింగ్ కేసులు,నేరాల నియంత్రణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ..**

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, మహిళలు మరియు బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు,పోలీసుల మధ్య సమన్వయంతో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు కృషి చేస్తామని సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.అనంతరం సీఐని పోలీసు అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కోడి పందెగాళ్లు అరెస్టు- రూ.7700 నగదు స్వాధీనం.

**పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 1**

రొంపిచెర్ల: కోడి పందెం అడుతున్న వారిపై దాడి చేసి 8 మంది కోడి పందెగాళ్లను అరెస్టు చేసి వారి నుంచి రూ.7700 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మధుసూధన్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పెద్దగొట్టిగల్లు గ్రామ పంచాయతీలోని రామిరెడ్డిగారిపల్లె సమీపంలో కోడి పందెం అడుతున్నారని గురువారం సాయంత్రం అందిన రహస్య సమాచారం మేరకు దాడి చేయగా 8 మంది నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.7700 నగదు రెండు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూథన్ తెలియజేశారు.

# నంద్యాల పట్టణంలో రూ. 78 లక్షల అభివృద్ధి పనులకు

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమిపూజ





**- 15వ ఆర్థిక సంఘం నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం**

**- పట్టణ సమగ్ర అభివృద్ధే ధ్యేయం: రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01:**

నంద్యాల పురపాలక పరిధిలోని పలు వార్డులలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సుమారు రూ. 77.88 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఆరు అభివృద్ధి పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గురువారం భూమిపూజ చేసి లాంఛనంగా ప్రారంభించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద మంజూరైన ఈ పనుల ద్వారా నగరంలోని పలు ప్రాంతాలలో అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం చేపట్టనున్నారు.

**ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ**

కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి, పట్టణ సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు, రహదారుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. జగజ్జనని నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణం రూ. 10.00 లక్షలు, అదే ప్రాంతంలో 300 మి.మీ సీసీ డ్రైన్ నిర్మాణం రూ. 13.88 లక్షలు, ముల్లాన్‌పేటలో వెజిటబుల్ మార్కెట్ అప్రోచ్ రోడ్డు సీసీ నిర్మాణం రూ. 10.00 లక్షలు, సలీం నగర్ లో మి.మీ సీసీ డ్రైన్ నిర్మాణం రూ. 20.00 లక్షలు, సూరజ్ హోటల్ ఎదురుగా డోర్ నెం. 25/395–15గా వరకు 450 మి.మీ సీసీ డ్రైన్ ఏర్పాటు రూ. 10.00 లక్షలు, నోమాన్ నగర్ లో కేబీఎస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం రూ. 14.00 లక్షలతో రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ నాగభూషణం రెడ్డి , మెప్మా పీడీ వెంకట దాస్, మాజీ కౌన్సిలర్ కృపాకర్, కొండారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునియార్ ఖలీల్, సర్దార్, నూర్ భాషా, ఆర్కే హిదాయత్ ఖాన్, పల్లె వెంకటసుబ్బయ్య , బుగ్గ రాముడు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న

## వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చం నాయుడు:

**ఎన్ పవర్ అక్టోబర్ 01:**



శ్రీ స్వామివారిని దర్శించుకున్న లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శ్రీ కింజరపు అచ్చం నాయుడు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం చైర్మన్ శ్రీ మణి నాయుడు మరియు ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు కృష్ణవేణి, వసంత, సూపరెంటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, సీ.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, చిత్తూరు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పట్టాలిస్తే వైసీపీ ఓర్వలేకపోతోంది-మంత్రి నారాయణ





- గొడ్డలి పార్టీ మిగిల్చిన రూ.10 లక్షల కోట్ల అప్పు తీరుస్తూనే సంక్షేమం
- ఇళ్ల పట్టాలపై అర్థంపర్థం లేని ఆరోపణలు.
- దొంగపట్టాలు ఇచ్చే పార్టీ మాది కాదు
- ఏళ్లనాటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నాం: మంత్రి నారాయణ




**నెల్లూరు:అక్టోబర్:1 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఘాటుగా స్పందించారు. నెల్లూరు పర్యటనలో మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ గొడ్డలి పార్టీ మిగిల్చి వెళ్లిన రూ.10 లక్షల కోట్ల అప్పును తీరుస్తూనే మరోవైపు పేదలకు సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని అన్నారు.

వైసీపీ నేతల తీరు పచ్చకామెర్ల వాడికి ఊరంతా పచ్చగా కనిపించిన చందంగా ఉందని విమర్శించారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తుంటే అర్థంపర్థం లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వైసీపీ మాదిరిగా కేవలం నివాస ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందడం తమ ప్రభుత్వ విధానం కాదన్నారు.

దొంగపట్టాలు ఇచ్చి రాజకీయ లబ్ధి పొందే పార్టీ మాది కాదన్నారు.ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామన్నారు.పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చి పూర్తి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎదురైన బాలారిష్టాలను అధిగమిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. పేదలకు మేలు జరుగుతుంటే వైసీపీ నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసని నారాయణ వ్యాఖ్యానించారు. తగిన సమయంలో ప్రజలు తమ నిర్ణయాన్ని వెల్లడిస్తారని అన్నారు.

**మున్సిపల్ ఎన్నికలపై.**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై కూడా మంత్రి స్పందించారు. కోర్టు పరిణామాలు ఎన్నికల ప్రక్రియకు అనుకూలంగా ఉన్నాయని, కోర్టు తీర్పులు, ఆదేశాలను పూర్తిగా అధ్యయనం చేసిన అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహాజన సభకు హాజరైన షేర్‌హోల్డర్‌కు విలువైన బహుమతి

## కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు చైర్మన్ చేతుల మీదుగా నాణ్యమైన బ్యాగు అందజేత



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 01:**

శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాజన సభలో బ్యాంకులో షేర్ ధనం కలిగి ఉన్న షేర్‌హోల్డర్‌గా హాజరైన సందర్భంగా గిఫ్ట్ కూపన్ పొందినట్లు తెలిపారు.

మహాజన సభలో భాగంగా గిఫ్ట్ కూపన్ ద్వారా ఎంపికైన తనకు బ్యాంకు చైర్మన్ చేతుల మీదుగా మంచి నాణ్యత కలిగిన బ్యాగును బహుమతిగా అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకు అభివృద్ధిలో షేర్‌హోల్డర్ల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేలా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, మహాజన సభ సందర్భంగా బహుమతులు అందించడం ద్వారా షేర్‌హోల్డర్లలో మరింత ఉత్సాహం కలుగుతుందని తెలిపారు.

బ్యాంకు చైర్మన్ చేతుల మీదుగా బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందని, బ్యాంకు భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు 15 సీలింగ్ ఫ్యాన్లు

## వితరణ చేసిన 786 సేవా సంఘం





**నాయుడుపేట అక్టోబర్ 1 పెన్ పవర్ తిరుపతి జిల్లా బ్యూరో**

నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల వసతి, సౌకర్యార్థం 786 సేవా సంఘం ఆధ్వర్యంలో 15 సీలింగ్ ఫ్యాన్లను బహుకరించారు. పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, సేవా సంఘం సభ్యులైన అరగొండ జయరామ్ - రేవతి దంపతులు తమ సొంత నిధులతో ఈ ఫ్యాన్లను పాఠశాలకు వితరణగా సమకూర్చారు. 786 సేవా సంఘం వ్యవస్థాపకులు షేక్ రఫీ అధ్యక్షతన, మండల విద్యాశాఖాధికారి బానాల మునిరత్నం సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాతలు అరగొండ జయరామ్ దంపతులు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని వరకుమారితో పాటు ఉపాధ్యాయులకు ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా 786 సేవా సంఘం వ్యవస్థాపకులు షేక్ రఫీ మాట్లాడుతూ తమ సంస్థ ఎల్లప్పుడూ విద్యారంగానికి అధిక ప్రాధాన్యతఇస్తూ పేద విద్యార్థులకు చేయూత నందిస్తోందన్నారు.

గతంలో పాఠశాల విద్యార్థినులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసిన సమయంలో ఫ్యాన్లు ఇస్తామని మాట ఇచ్చిన జయరామ్-రేవతి దంపతులు, ఇచ్చిన మాట ప్రకారం ఫ్యాన్లను సమకూర్చడం అభినందనీయమన్నారు సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ సూచనలు, ప్రోత్సాహంతో పాఠశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎంఈఓ బానాల మునిరత్నం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థుల అవసరాలకు ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్న 786 రఫీ మరియు దాతల సేవలను కొనియాడారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వరకుమారి, ఉపాధ్యాయులు, నాయకులు అవధానం సుధీర్, నిత్య కృష్ణారెడ్డి, వెంకీ, బబిత, ధనక్క, హైమావతమ్మ, ఎస్ఎంసీ చైర్మన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారం



**అక్టోబర్ 1పెన్ పవర్**

పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, మొగిలి గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం ఉదయం ఘనంగా జరగింది.ఆలయ కమిటీ చైర్మన్ గా కమలనాథ రెడ్డి, వారి డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డా.కలికిరి మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, బంగారుపాళ్యం మండల టీడీపీ మాజీ అధ్యక్షులు ఎన్.పి జయప్రకాశ్, టీడీపీ అధ్యక్షులు ఎన్.పి ధరణి ప్రసాద్ హాజరుయినారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాతో యువతకు ఉద్యోగాల బాట-మంత్రి నారాయణ

## 672 మందికి నియామక పత్రాలు అందజేసిన మంత్రి










**నెల్లూరు:అక్టోబర్:1 పెన్ పవర్ నెల్లూరు బ్యూరో**

యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ అన్నారు. పరిశ్రమలు పెద్ద ఎత్తున రాష్ట్రానికి వస్తేనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు. ఈ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేశ్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

నెల్లూరులోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు గురువారం మంత్రి నారాయణ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన పలువురు మహిళా అభ్యర్థులు భావోద్వేగానికి గురై ఆనందభాష్పాలు పెట్టుకున్నారు. జాబ్ మేళాల ద్వారా తమకు ఉద్యోగావకాశాలు కల్పించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని మంత్రి తెలిపారు. రికార్డు స్థాయిలో 5,674 మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 672 మందికి నియామక పత్రాలు అందజేశామని చెప్పారు.టాప్ కార్పొరేట్ కంపెనీల్లో 46 సంస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించినట్లు వెల్లడించారు. ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశాలు లభించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన మెప్మా సిబ్బందిని అభినందించారు.

ఈ ఉద్యోగం మీ భవిష్యత్తుకు తొలి మెట్టని,ఉద్యోగంలో చేరిన తర్వాత నైపుణ్యాలను పెంచుకుంటూ అంచెలంచెలుగా ఎదగాలని మంత్రి సూచించారు. దేశంలోని టాప్ టెన్ కుబేరుల్లో అధికశాతం మంది కింది స్థాయి నుంచి ప్రారంభించి ఉన్నత స్థాయికి ఎదిగారని గుర్తుచేశారు.

తన జీవితానుభవాలను ప్రస్తావిస్తూ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్స్ సాధించినప్పటికీ గంటకు రూ.4 జీతానికి వీఆర్సీలో పనిచేశానని మంత్రి తెలిపారు. అనంతరం నారాయణ విద్యాసంస్థలను స్థాపించి అంచెలంచెలుగా ఎదిగానని చెప్పారు.ఇప్పటికీ నేను నిరంతర విద్యార్థినే అని పేర్కొన్నారు.

దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం రాష్ట్రానికి రాబట్టగలిగామని మంత్రి తెలిపారు. పరిశ్రమల స్థాపన ద్వారా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గంలోనూ ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమం లో మెప్మా పీడీ కిరణ్‌కుమార్, నారాయణ ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ సెక్రటరీ వినయ్‌కుమార్, డైరెక్టర్ దత్తాత్రేయశర్మ, డీన్ ధనుంజయరావు, ప్రిన్సిపాల్ రవిప్రసాద్‌నాయుడు, ఏజీఎం శ్రీధర్, ఏఓ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో వైసిపికి యువత జోరు... రవిచంద్ర కిషోర్ రెడ్డి సమక్షంలో వైసీపీలోకి భారీ చేరికలు...





**నంద్యాల ప్రతినిధి పెన్ పవర్ అక్టోబర్ 01**

నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి ఆధ్వర్యంలో వైసీపీలో భారీగా చేరికలు జరిగాయి. ప్రముఖ వ్యాపారవేత్త రేగటి అనిల్ రెడ్డి తన స్నేహితులు, సన్నిహితులతో కలిసి సుమారు 500 మందితో వైసీపీ కండువా కప్పుకున్నారు.

వ్యాపారవేత్తగా కొనసాగుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన రేగటి అనిల్ రెడ్డి... పార్టీ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో వైసీపీలో చేరినట్లు తెలిపారు.

గతంలో టీడీపీ నాయకుడిగా పనిచేసిన తన తాత మునిశేషి రెడ్డికి నంద్యాలలో మంచి ప్రజాబలం ఉందని పేర్కొన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి యువ నాయకత్వం పట్ల ఆకర్షితుడై వైసీపీలో చేరినట్లు రేగటి అనిల్ రెడ్డి తెలిపారు.

అనిల్ రెడ్డితో పాటు చేరిన 500 మందికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి వైసీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాలలో వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని వైయస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప రాజకీయాలు చేయలేదని కుల మతాలకు , పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాలలో ఒక్క శాశ్వత పని కూడా చేయలేదని వైకాపా పార్టీలో చేసిన పనులను పూర్తి చేయలేకపోయారు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు అన్ని వైకాపా పార్టీ అధికారంలో ఉన్నపుడు నిర్మించినవే అదే విధంగా టీడీపీ నాయకులు పిల్లి అద్దంలో చూసుకుని పులిలాగ ఉన్నామని అనుకుంటున్నారని ప్రజలు ఎవ్వరికి విలువ ఇవ్వాలో తెలుసుకున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేస్తామని తెలిపారు.

రేగటి అనిల్ రెడ్డి తో పాటు బాలాజీ రెడ్డి, రవితేజ, శివ రాఘవ,ప్రదీప్ రెడ్డి, కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, కూరాకు ఆంజనేయ ప్రసాద్, ప్రసాద్, షణ్ముఖ,పవన్ రాఘవేంద్ర, అశోక్ రెడ్డి, భార్గవ్, బాలకృష్ణ, నవీన్,మనీ, మనోజ్, సూర్యప్రకాశ్ రెడ్డి, సందీప్ కుమార్, కాసుల నవీన్, కాసుల నాగరాజు, సుబ్రహ్మణ్యం, వై రాజు, పవన్ కళ్యాణ్, సంపత్ రాజ్ కుమార్, బాలకృష్ణ మరియు వారి సన్నిహితులు స్నేహితులు అందరూ ఈరోజు వైఎస్ఆర్సిపి లో చేరడం జరిగింది.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ





**నాయుడుపేట అక్టోబర్ 1పెన్ పవర్ జిల్లా బ్యూరో**

నాయుడుపేట పట్టణ సమగ్ర అభివృద్ధితో పాటు నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ స్పష్టం చేశారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని అగ్రహారపేట, అరుంధతీవాడ మాతమ్మ గుడి వద్ద ప్రారంభమైన భారీ ర్యాలీ స్థానిక హరిజనవాడ వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే లబ్ధిదారులకు స్వయంగా 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటించారు.రాబోయే రెండేళ్ల వ్యవధిలో నాయుడుపేట పట్టణ రూపురేఖలు మారుస్తామన్నారు. వెంకటగిరి రోడ్డులోని స్వర్ణముఖి నది వరకు రోడ్డు డివైడర్లు, అత్యాధునిక సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి పట్టణాన్ని సుందరీకరిస్తామని చెప్పారు.226 కోట్లతో తాగునీటి ప్రాజెక్ట్: పట్టణ ప్రజల శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి సుమారు 226 కోట్ల అంచనా వ్యయంతో కేపీ తెలుగుగంగ కెనాల్ అనుసంధాన ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని వెల్లడించారు. పేద ప్రజలందరూ టిడ్కో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.నియోజకవర్గంలో 90 శాతానికి పైగా అర్హులైన వారికి మూడు దశల్లో నూతన పింఛన్లను మంజూరు చేసి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారికి సంక్షేమ పథకాలు దక్కేలా రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తుతానని చెప్పారు.అంతేకాకుండా అర్హులైన నిరుపేద కార్మికులకు అన్నా చెరువు వద్ద ఇళ్ల పట్టాలు మంజూరయ్యేలా చిత్తశుద్ధితో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి చారిత్రాత్మక హామీలను సమర్థవంతంగా అమలు చేస్తూ పేదల అభ్యున్నతికి బాటలు వేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్ అక్టోబర్ సందర్భంగా అవగాహన ర్యాలీ..

**అక్టోబర్ 1పెన్ పవర్**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ మంత్ అక్టోబర్ సందర్భంగా భువనగిరి పట్టణంలో గురువారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగంగా ఫ్లాష్ వాక్ మరియు ప్రజా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి శ్రీ రవీందర్ నాయకత్వం వహించగా, భువనగిరి టౌన్ సిఐ శ్రీ రమేష్ , రూరల్ సిఐ శ్రీ చంద్రబాబు ఎస్సై, లు శ్రీ అనిల్ , శ్రీ లక్ష్మీనరసయ్య తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ & మీడియా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు.

**ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ..**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఓటిపి పిన్ను ,సి వి వి. బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని,

అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ వెబ్‌సైట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు కలిసి సైబర్ నేరాల నివారణ, వ్యక్తిగత సమాచార భద్రత, డిజిటల్ సురక్షిత వినియోగంపై ప్రజా ప్రతిజ్ఞ చేశారు.

“ఆలోచించి క్లిక్ చేయండి ధృవీకరించి స్పందించండి సురక్షితంగా ఉండండి” అనే సందేశంతో సైబర్ భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు.

# 'రాజమండ్రి సిటీ' రాజకీయం మంచి హాటే... !



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజమండ్రి సిటీ (రాజమహేంద్రవరం అర్బన్) నియోజకవర్గ రాజకీయం ప్రస్తుతం అధికార కూటమి ఆధిపత్యంతో స్థిరంగా సాగుతున్నా.. వైసీపీ నేత, మాజీ ఎంపీ భరత్ కూడా అదే రేంజ్‌లో పాలిటిక్స్ చేస్తున్నారు. ఈ నియోజకవర్గం.. టీడీపీకి బలమైన కంచుకోట. కూటమి బలం విషయానికి వస్తే.. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు): 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం దక్కించుకున్నారు. అదే ఎన్నికల్లో ఎంపీ నుంచి ఎమ్మెల్యే స్థాయికి దిగి పోటీ చేసిన మార్గాని భరత్ రామ్ 71,404 ఓట్ల భారీ తేడాతో ఓడిపోయారు.
ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రస్తుతం నియోజకవర్గంలో 'మన వార్డులో -- మన ఆదిరెడ్డి' అనే వినూత్న కార్యక్రమంతో నిరంతరం ప్రజల్లో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నాయకులను కలుసుకుంటు న్నారు. కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇక, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి ప్రభావం కూడా నియోజకవర్గంపై బాగానే ఉందని అంటున్నారు. రాజమండ్రి లోక్‌సభ స్థానం నుండి బీజేపీ తరపున గెలిచిన దగ్గుబాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అభివృద్ధి పనుల విషయానికి వస్తే.. 2027లో రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గం లో ఘాట్ల ఆధునీకరణ, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. నిధుల కేటాయింపు కూడా ముమ్మరంగానే సాగుతోంది. నగరంలో దాదాపు రూ. 350 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు, ఇటీవల ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అదనపు భవనాలకు నిధులు కేటాయించారు. ఇవన్నీ.. ఎమ్మెల్యే వాసు నేతృత్వంలోనే జరుగుతున్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. మరోవైపు త్వరలోనే జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యవహారం కూడా కీలకంగా మారింది. రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల చుట్టూ టీడీపీ వర్సెస్ వైసీపీ రాజకీయాలు కొనసాగుతున్నాయి. చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేసి "గ్రేటర్ రాజమండ్రి" ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై హైకోర్టులో ఉన్న వివాదాల కారణంగా గత కొంతకాలంగా ఈ స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీనిపై తుది తీర్పు కోసం రాజకీయ పార్టీలు ఎదురుచూస్తున్నాయి. అంతర్గత రాజకీయ సమీకరణాల విషయానికి వస్తే.. మేయర్ సీటు కోసం పోటీ నెలకొంది. ఈ సీటును దక్కించుకు నేందుకు కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, బీజేపీల మధ్య అంతర్గత చర్చలు కొనసాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే.. పోటీ గట్టిగా నడుస్తున్నాయి. మరోవైపు జనసేన స్థానిక శ్రేణుల్లో కొంత సమన్వయ లోపం చర్చనీయాంశంగా మారింది. ఇక, వైసీపీ విషయానికి వస్తే.. గత ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ఎంపీ/ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మళ్లీ పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. కానీ, కూటమి వేవ్‌తో పాటు ఆదిరెడ్డి కుటుంబానికి ఉన్న స్థానిక పట్టు ముందు ప్రస్తుతం ప్రతిపక్షం డిఫెన్స్‌లో పడిందని విశ్లేషకులు చెబుతున్నారు.

# జగన్ పులివెందులకు బాబు పవన్...అందుకేనా ?

**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ సొంత ఇలాకా పులివెందుల అన్నది తెలిసిందే. ఆయన తండ్రి కాలం నుంచి అక్కడ రాజకీయ కోటను నిర్మించుకుని వరసబెట్టి ప్రతీ ఎన్నికల్లోనూ గెలుస్తూ వస్తున్నారు. అలాంటి పులివెందులకు ఇపుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలసికట్టుగా వస్తున్నారు. ఈ నెల 5న పులివెందులలో జరిగే అధికారిక కార్యక్రమాలలో వారు పాల్గొంటారు అని అంటున్నారు. దాంతో అక్టోబర్ 5న ఏపీ మొత్తం పులివెందుల వైపు చూసే అవకాశం ఉంది. అలా ఓవర్ టూ పులివెందులగా ఆ రోజు కొన్ని గంటల పాటు మీడియా మొత్తం ఫోకస్ చేయనుంది.



**రాజకీయంగా చర్చ :**
నిజానికి అధికార పార్టీ పెద్దలు ఎక్కడికి అయినా వెళ్లవచ్చు. అయితే ప్రత్యేకించి కొన్ని ప్రాంతాలకు వెళ్ళినపుడు అక్కడ పొలిటికల్ వైబ్రేషన్స్ వేరేగా ఉంటాయి. అందుకే అంతటి చర్చకు ఆస్కారం ఏర్పడుతుంది. విషాయానికి వస్తే అక్టోబర్ 5వ తేదీన వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో బబు పవన్ పర్యటించనున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో బాబు పవన్ కలిసి పర్యటించనుండటం ఇదే మొదటిసారి కావడంతో ఈ విషయం రాజకీయంగా ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే అధికారిక కార్యక్రమాల్లోనే వారు పాల్గొంటారు అని అంటున్నారు.

**అభివృద్ధికి శ్రీకారం :**
ఇక పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం పార్నపల్లె సమీపంలో సుమారు 480 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన భారీ తాగునీటి ప్రాజెక్టు జల్ జీవన్ మిషన్ అమరజీవి జలధారని చంద్రబాబు పవన్ కలిసి ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా ఏడు మండలాల్లోని సుమారు 5.5 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందనుంది. అదే విధంగా పులివెందుల పరిధిలోని అర్హులైన పేద ప్రజలకు శాశ్వత ఇళ్ల పట్టాలను ఈ ఇద్దరు నేతలు పంపిణీ చేయనున్నారు. పులివెందుల నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు మౌలిక వసతుల పనులకు సైతం శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం ఈ పర్యటనలో భాగంగా కూటమి ప్రభుత్వం తరఫున ఒక భారీ బహిరంగ సభను కూడా నిర్వహించేందుకు అధికారులు స్థానిక కూటమి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి ఈ సభలో బాబు పవన్ ఏమి మాట్లాడుతారు అన్నదే ఉత్కంఠను రేపుతోంది.

**స్థానిక ఎమ్మెల్యేగా :**
జగన్ మూడు సార్లు పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. అలాగే ఒకసారి ముఖ్యమంత్రిగా రెండు సార్లు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. గతంలో విపక్ష నేతగా అసెంబ్లీకి హాజరైన జగన్ ఈసారి మాత్రం అసలు వెళ్లడం లేదు, దాంతో స్థానిక ఎమ్మెల్యేగా జగన్ గురించి కూటమి పెద్దలు ఏమి మాట్లాడుతారు అన్నది కూడా చర్చగా ఉంది. అసెంబ్లీకి స్థానిక ఎమ్మెల్యే రావడం లేదన్న అంశం ప్రస్తావిస్తే కనుక అది రాజకీయంగా కాక పుట్టించే చాన్స్ ఉంది. నిజానికి ఎమ్మెల్యేగా పులివెందుల అభివృద్ధి విషయంలో జగన్ ఏమి చేశారు, కూటమి ప్రభుత్వం ఏమి చేసింది అన్నది కూడా ఈ ఇద్దరు నేతలు వివరించే చాన్స్ ఉంది. మొత్తానికి బాబు జగన్ కలిసి పులివెందుల రావడం అన్నది రాజకీయంగా చర్చకు తావు ఇస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పులివెందుల మున్సిపాలిటీ, అలాగే జెడ్పీటీసీలు ఎంపీపీలు కూడా గెలుచుకోవాలని కూటమి పక్కగా టార్గెట్ చేస్తోంది.

# వైసీపీ ఎంపీ: మాస్ పాలిటిక్స్ చేయాల్సిందే... !



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో రాజకీయం అంటే.. ఊర మాస్! ఈ మాట నాయకులే చెబుతున్నారు. క్లాస్ పాలిటిక్స్ ఇక్కడ నడిచే పరిస్థితి లేదు. బహుశ ఈ విషయం ఇంకా వైసీపీ ఎంపీగా ఉన్న తిరుపతి నేత.. గురుమూర్తికి తెలిసినట్టుగా లేదు. ఆయన రెండోసారి విజయం దక్కించుకున్నాక కూడా ఇంకా క్లాస్ పాలిటిక్స్‌కే మొగ్గు చూపుతున్నారు. దీంతో ఆయన పెద్దగా పుంజుకుంటున్నట్టు కనిపించడం లేదన్నది పార్టీలో జరుగుతున్న చర్చ. గతంలో జగన్ కు ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేసిన ఆయన, 2021 ఉపఎన్నికలో తొలిసారి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో రెండోసారి తిరుపతి ఎంపీగా విజయం సాధించారు.
నియోజకవర్గ సమస్యలపై ప్రశ్నలు సంధించే విషయంలో గురుమూర్తి ముందున్నమాట వాస్తవం. పార్లమెంటులో తిరుపతికి సంబంధించిన పలు మౌలిక సదుపాయాల సమస్యలపై వందకు పైగా ప్రశ్నలు సంధించారు. రైల్వే, రోడ్డు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలు కూడా ఉన్నాయి. అదేసమయంలో తిరుపతిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థను అమరావతికి తరలించాలనే ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ, తిరుపతిలోనే 15 ఎకరాల శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇక, తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వివాదంపై వైసీపీ తరఫున ఎంపీ గట్టిగా వాయిస్ వినిపించారు. కానీ, ఇవేవీ పెద్దగా ఆయనకు పేరు తీసుకురావడం లేదు. రాష్ట్రంలో వైసీపీ అధికారం కోల్పోయినప్పటికీ, తిరుపతి రీజియన్‌లో పార్టీని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. జగన్ కు నమ్మకస్థుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో ముందంజలో ఉంటున్నారు. కానీ, మేజర్ పాలిటిక్స్‌విషయానికి వస్తే.. తిరుపతిలో కూటమి బలంగాఉంది. టీడీపీ, జనసేన, బీజేపీల నాయకులు రాజకీయంగా దూకుడు ప్రదర్శిస్తున్నారు.
వీరితో కంపేర్ చేసుకుంటేతిరుపతి ఎంపీగా గురుమూర్తి వెనుకబడ్డారన్నది వాస్తవం. ఈ విషయాన్ని పార్టీ నాయకు లు కూడా అధిష్టానానికి వివరిస్తున్నారు. ప్రస్తుతం మాస్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్న నాయకులు మాత్రమే రాజకీయాల్లో దూకుడుగా ఉంటున్నారు. కానీ, గురుమూర్తి స్టయిల్ వేరేగా ఉంది. దీంతో తిరుపతిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చక్రం తిప్పుతున్నామని నాయకులు అంటున్నారు. అయితే.. దీనిని కొందరు నాయకులు వ్యతిరేకిస్తున్నారు. ఇక, ఎంపీగా తనకంటే ప్రత్యేక వర్గాన్ని మెయిటెన్ చేయకపోవడం ఒకరకంగా మంచిదే అయినా.. ఫ్యూచర్ పాలిటిక్స్‌కు మాత్రం ఎంపీకి ఇబ్బందన్న చర్చ ఉంది. సో.. గురుమూర్తి మాస్ పాలిటిక్స్‌వైపు దృష్టి పెట్టాలన్నది మెజారిటీ నాయకులు కోరుతున్న మాట.

## రాజకీయాల్లో రాణించే..శాసించే..
# సీన్ సాయిరెడ్డికి ఉందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి అంత సీన్ ఉందా? రాజకీయాల్లో రాణించగలరా? అసలు ఏపీ రాజకీయాలను ఇసుమంతైనా శాసించగలరా? ఇదే ప్రశ్న వినిపిస్తుంది. కేవలం సామాజికవర్గం ఒక్కటే ఉంటే సరిపోదు. ఆర్థిక పరిస్థితులు కూడా అనుకూలించవు. రాజకీయాల్లో రాణించాలంటే.. శాసించాలంటే నిరంతరం జనంలో ఉండాలి. వారికి దగ్గరవ్వాలి. కేవలం ఒక పార్టీ పెట్టి తానేదో ఏపీ ప్రజలను ఉద్ధరిస్తానని బయలుదేరితే సాయిరెడ్డిని నమ్మేదెవరు? దగ్గరకు వచ్చేదెవరు? గత కొంత కాలంగా ఆయన మీడయా సమావేశాలను చూసిన తర్వాత అర్థమయింది ఇదే. తాజాగా ఉత్తరాంధ్ర నుంచి పాదయాత్ర చేస్తానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. పాదయాత్రతో అధికారంలోకి రావడం కాని, మరొక పార్టీని దెబ్బతీయడం కాని జరిగితే ప్రతి ఒక్కరూ పాదయాత్ర చేస్తారు. మరి విజయసాయిరెడ్డి ఏం కోరుకుంటున్నారు? ఆయన రాజకీయ పార్టీ పెట్టింది ఎవరి కోసం? ఇదే రకమైన ప్రశ్నలు సోషల్ మీడియలో జోరుగా వినిపిస్తున్నాయి.

**సొంతంగా ఎదగగలరా?**
విజయసాయిరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సొంతంగా రాణించేందుకు, ఒక సరికొత్త ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. వైసీపీకి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆయన, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా నూతన రాజకీయ పార్టీని స్థాపించే పనుల్లో నిమగ్నమయ్యారు. విజయసాయిరెడ్డి తాను పెట్టబోయే కొత్త పార్టీలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోవడం లేదని, మహారాష్ట్రలో బాల్ థాకరే తరహాలో కేవలం పార్టీకి మెంటార్‌గా మాత్రమే ఉంటానని ప్రకటించారు. అలాగే తన పార్టీలో 66 శాతం అవకాశాలు 40 ఏళ్లలోపు యువతకే ఇస్తానని స్పష్టం చేశారు. దీని ద్వారా తెర వెనుక ఉండి నడిపించే వ్యూహకర్తగా రాణించాలని ఆయన భావిస్తున్నారు. ఇటు అధికార తెలుగుదేశం , అటు ప్రతిపక్ష వైసీపీ కుటుంబ పార్టీలుగా మారిపోయాయని ఆయన విమర్శిస్తున్నారు. ఈ రెండింటికీ ప్రత్యామ్నాయంగా మూడో ప్రత్యామ్నాయం శక్తిగా ఎదగాలని ఆయన రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నారు.

**అనుభవం ఉన్నా.. పట్టు ఎక్కడ?**
వైఎస్ రాజశేఖర రెడ్డి, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇద్దరికీ అత్యంత సన్నిహితుడిగా, వైసీపీలో నంబర్-2 నాయకుడిగా తెరవెనుక రాజకీయం నడిపిన అపార అనుభవం, వ్యూహాత్మక చతురత ఆయనకు ఉన్నాయి. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర ప్రాంతాలతో ఆయనకు ఉన్న భావోద్వేగ బంధం, అక్కడ ఆయనకున్న పట్టు కొత్త పార్టీకి బలంగా మారే అవకాశం ఉంది. కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా ప్రజల ఆదాయం పెంచడం, ధరలు తగ్గించడం వంటి ఐదు సూత్రాల ఆర్థిక ఎజెండాతో ముందుకు వెళ్తున్నారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి మొదటి నుండి వైసీపీ ముద్ర ఉన్న నాయకుడు కావడం వల్ల, ఆయన కొత్త పార్టీ పెడితే అది మెజారిటీగా వైసీపీ ఓట్లను, ఆ పార్టీ అభిమానులనే చీల్చే ప్రమాదం ఉందని ఆయన అనుచరులు భావిస్తున్నారు. కానీ అది సాధ్యం అయ్యే అవకాశం లేదు. వైఎస్ షర్మిల జగన్ ఓటు బ్యాంకును చీల్చలేకపోయారన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఏపీలో బలమైన పునాదులున్న కూటమి , వైసీపీలను ఎదుర్కొని క్షేత్రస్థాయిలో సొంత క్యాడర్‌ను, నమ్మకమైన నాయకత్వాన్ని నిర్మించుకోవడం అంత సులువు కాదు. మరి విజయసాయిరెడ్డి పేరులో విజయ అనే పేరు రాజకీయాల్లో కనుమరుగై చివరి పేరు మిగిలే అవకాశాలున్నాయన్న సెటైర్లు సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నాయి.

# టీడీపీ వర్సెస్ వైసీపీ.. యుద్ధం మామూలుగా లేదుగా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, వైసీపీ సోషల్ మీడియా వేదికగా యుద్ధమే చేస్తున్నాయి. ఒకరకంగా చెప్పాలంటే ప్రతి నియోజకవర్గంలో టీడీపీ వర్సెస్ వైసీపీ మధ్య వార్ మామూలుగా లేదు. చిత్తూరు నియోజకవర్గంలో టీడీపీ మరియు వైసీపీ మధ్య రాజకీయ విమర్శలు సోషల్ మీడియాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోల
రూపంలో తీవ్రరూపం దాల్చాయి. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఏఐ ద్వారా వీడియోను సోషల్ మీడియాలో పోరుకు దిగాయి. చూసే వారికి ఇది కొత్త అనుభవమయినా.. రెండు పార్టీలు తగ్గడం లేదు. ఒకరిపై మరొకరు బురద జల్లుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఈ రకంగా ఉపయోగపడుతుంది. వ్యక్తిగత దూషణలు, విమర్శలతో ప్రజలను తమ వైపునకు మళ్లించేందుకు చేసుకునే ప్రయత్నంలో భాగంగా రెండు పార్టీలు బహిరంగంగానే ఇటువంటి విమర్శలకు దిగుతుండటంతో చిత్తూరు నియోజకవర్గంలో క్షణం.. క్షణం ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలున్నాయి. ఎవరు చెప్పేది నిజం? ఏది అవాస్తవం? అన్నది ప్రజలు వచ్చే ఎన్నికల్లో తీర్పు రూపంలో చెబుతారా? లేదా? రెండు పార్టీల వైఖరి చూసి విసుగెత్తిపోతారా? అన్నది చూడాల్సి ఉంది.

**టీడీపీ ఆరోపణలతో...**
చిత్తూరులో ఏఐ పొలిటికల్ వార్ ముదిరిందనే చెప్పాలి.వైసీపీ ఇన్‌చార్జి విజయానందరెడ్డి, ఆయన అనుచరులపై ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక, భూ దందాలు, అక్రమ లిక్కర్ వ్యాపారాలంటూ చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వర్గం వీడియోలను విడుదల చేసింది. వైసీపీ నేత , చిత్తూరు నియోజకవర్గం విజయానందరెడ్డి ఎర్రచందనం స్మగ్లర్లతో న్న అనుబంధం, అక్రమ ఇసుక తరలింపు, భూ దందాలు చేయడం వంటి వాటిపై టీడీపీ ఆరోపణలు చేసింది. ఇది స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అనుచరుల పనేనని గుర్తించి వైసీపీ నేతలు దానికి బలంగా కౌంటర్ ఇస్తున్నారు. తమ నేతను బజారుకీడ్చిన జగన్మోహన్ పై వారు కూడా వీడియోలు తీసి పోస్టు చేయడంతో ఈ వివాదం ఎందాకా వెళుతుందన్నది ఎవరికీ అర్థం కాకుండా ఉంది.

**వైసీపీ స్ట్రాంగ్ కౌంటర్...**
టీడీపీ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ వర్గం చేసిన ఆరోపణలకు వైసీపీ కౌంటర్ ఇచ్చింది. ఎమ్మెల్యేను టార్గెట్ చేస్తూ వైసీపీ సోషల్ మీడియా విభాగం 'బటర్ బన్ను ఎమ్మెల్యే' పేరుతో ఓ ఏఐ వీడియోను రూపొందించింది. రెండేళ్లుగా భూములు, ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించింది. గురజాల జగన్మోహన్ వీడియోలతో వరస ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వీడియోలను పోస్టు చేసింది. ఈ రెండు పార్టీల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రచారం వైరల్ గా మారింది. బహిరంగ సభలు, ప్రెస్ మీట్లను దాటి ఇరు పార్టీలు సోషల్ మీడియా వేదికగా ఏఐ టెక్నాలజీని వాడుకుంటూ వ్యక్తిగత విమర్శలు, పరస్పర ఆరోపణలతో వీడియోలను వైరల్ చేస్తున్నాయి. పోలీసులు అప్రమత్తమయ్యారు. రెండు పార్టీల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకునే అవకాశముందని భావించి పోలీసులు ఈ రకమైన వీడియోలు చేసిన వారిపై చర్యలకు సిద్ధమయినట్లు తెలిసింది.

# టీమిండియాకు ఎదురుదెబ్బ.. మూడో వన్డేకు ప్రసిద్ధ్ కృష్ణ దూరం.. యువ పేసర్ కు చాన్స్!

- వెస్టిండీస్‌తో రెండో వన్డేలో తొడ కండరాల గాయంతో మైదానం వీడిన ప్రసిద్ధ్
- అతని స్థానంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌కు జట్టులో చోటు
- పరీక్షల కోసం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్‌కు వెళ్లనున్న ప్రసిద్ధ్
- న్యూజిలాండ్ పర్యటనకు ప్రసిద్ధ్ లభ్యతపై నెలకొన్న ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఉన్న భారత జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. కీలక పేస్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ తొడ కండరాల గాయం (హ్యామ్‌స్ట్రింగ్) కారణంగా మూడో వన్డేకు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ పేసర్ అన్షుల్ కంబోజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. గువహటి వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. బౌలింగ్ చేస్తున్న సమయంలో ప్రసిద్ధ్ కృష్ణ అసౌకర్యంగా కనిపించాడు. తన తొలి స్పెల్‌లో నాలుగు ఓవర్లు వేసిన అతను, 31వ ఓవర్ వేసిన తర్వాత మైదానం వీడాడు. మొత్తం మీద కేవలం ఐదు ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేయడంతో, అతని స్థానంలో జట్టు యాజమాన్యం పార్ట్ టైమ్ బౌలర్ నమన్ ధిర్‌తో బౌలింగ్ చేయించాల్సి వచ్చింది. గాయం తీవ్రతను అంచనా వేసేందుకు ప్రసిద్ధ్ కృష్ణను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు పంపనున్నారు. అక్కడ జరిపే స్కాన్‌ల ఆధారంగా అతను కోలుకోవడానికి ఎంత సమయం పడుతుందనే దానిపై స్పష్టత రానుంది. "ప్రసిద్ధ్ మూడో వన్డే ఆడటం లేదు. తదుపరి పరీక్షల కోసం అతను బెంగళూరు వెళతాడు. ప్రస్తుతానికి అతని స్థానంలో కంబోజ్‌ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది" అని బీసీసీఐ వర్గాలు గురువారం ఓ వార్తా సంస్థకు తెలిపాయి. అన్షుల్ కంబోజ్‌ను, ప్రస్తుతం పుదుచ్చేరిలో ఆస్ట్రేలియా 'ఏ' జట్టుతో జరుగుతున్న మ్యాచ్ నుంచి బీసీసీఐ వెనక్కి పిలిపించింది. ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి 3 వికెట్లు తీసిన కంబోజ్, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం రెండు ఓవర్లు వేసిన అనంతరం, అతడికి తాజా సమాచారం అందించారు. దాంతో అతడు భారత జట్టుతో చేరేందుకు బయలుదేరాడు.

ప్రసిద్ధ్ గాయం కేవలం ఈ సిరీస్‌కే కాకుండా, త్వరలో జరగనున్న న్యూజిలాండ్ పర్యటనపైనా ఆందోళన కలిగిస్తోంది. ఆ పర్యటనలో ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఉన్న నేపథ్యంలో ప్రసిద్ధ్ వంటి కీలక

బౌలర్ లభ్యత జట్టుకు చాలా ముఖ్యం. మూడో వన్డేలో ప్రసిద్ధ్ లేకపోవడంతో, ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లలో బెంచ్‌కే పరిమితమైన సీనియర్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు లేదా ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డికి తుది జట్టులో చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది.

# వన్డే క్రికెట్‌లో కొత్త చరిత్ర.. ప్రపంచ రికార్డు బద్దలుకొట్టిన టీమిండియా!

- వెస్టిండీస్‌తో రెండో వన్డేలో భారత్‌కు చారిత్రక విజయం
- వన్డేల్లో టీమిండియాకు ఇదే అత్యధిక స్కోరు ఛేజింగ్
- కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అజేయ డబుల్ సెంచరీ
- అతివేగంగా 300 పరుగులు చేసిన జట్టుగా ప్రపంచ రికార్డు
- దక్షిణాఫ్రికా 18 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టిన భారత్



**హైదరాబాద్ పెన్ పవర్:** శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. వెస్టిండీస్‌తో గువాహటి వేదికగా నిన్న జరిగిన రెండో వన్డేలో 406 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి అద్భుత విజయాన్ని అందుకుంది. వన్డే ఫార్మాట్‌లో భారత్‌కు ఇదే అతిపెద్ద విజయవంతమైన ఛేజింగ్ కావడం విశేషం. ఈ భారీ ఛేదనలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ముందుండి నడిపించాడు. కేవలం 133 బంతుల్లోనే అజేయంగా 223 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ వీరోచిత ఇన్నింగ్స్‌తో టీమిండియా 43.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తి చేసింది.

**భారత్ మరో ప్రపంచ రికార్డు**

ఈ మ్యాచ్‌లో భారత్ మరో ప్రపంచ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. వన్డేల్లో అత్యంత వేగంగా 300 పరుగుల మార్కును అందుకున్న జట్టుగా నిలిచింది. కేవలం 175 బంతుల్లోనే (30 ఓవర్లలోపు) టీమిండియా ఈ ఘనతను సాధించింది. ఇంతకుముందు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది. 2006లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియాపై ఆ జట్టు 194 బంతుల్లో 300 పరుగులు చేసింది. తాజాగా ఆ రికార్డును భారత జట్టు బద్దలుకొట్టింది.

# ఇషాన్ కిషన్ ఎమోషనల్.. భారత్ తరఫున ఆడటం వేరే ఫీలింగ్!

**పతకం కోసం ఆడటం ప్రత్యేకమన్న ఇషాన్**

**శ్రీలంకపై 80 పరుగులతో మెరిసిన కిషన్**

**45 పరుగులకే శ్రీలంక ఆలౌట్**

**జట్టు అవసరాలే ముఖ్యమన్న ఇషాన్**

**శనివారం పాకిస్థాన్‌తో స్వర్ణ పోరు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత్ తరఫున ఆడటం.. అందులోనూ పతకం కోసం పోరాడటం చాలా ప్రత్యేకమైన అనుభూతినిస్తుందని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. సాధారణ అంతర్జాతీయ మ్యాచ్‌లతో పోలిస్తే ఆసియా క్రీడల్లో కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుందని చెప్పాడు. శ్రీలంకతో జరిగిన సెమీఫైనల్లో ఇషాన్ కిషన్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. 80 పరుగులతో రాణించి భారత్ 169 పరుగులు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అనంతరం భారత బౌలర్లు శ్రీలంకను కేవలం 45 పరుగులకే ఆలౌట్ చేయడంతో భారత్ ఘన విజయం సాధించింది. "భారత్ కోసం ఆడుతున్నప్పుడు.. ముఖ్యంగా పతకం కోసం ఆడుతున్నప్పుడు మనసులో ఏదో ప్రత్యేకమైన భావన ఉంటుంది. ఇక్కడ బీసీసీఐ కోసం కాదు.. మొత్తం దేశం కోసం ఆడుతున్నామనే ఫీలింగ్ వస్తుంది. చుట్టూ భారత జెండాలు కనిపించడం, అభిమానులు పెద్ద సంఖ్యలో మద్దతు ఇవ్వడం ఆ అనుభూతిని మరింత పెంచుతుంది. బయటకు చూపించకపోయినా లోపల మాత్రం



కొంత ఎక్కువ ఒత్తిడి ఉంటుంది" అని ఇషాన్ చెప్పాడు. పగుళ్లు కనిపించే పిచ్‌పై బ్యాటింగ్ చేయడం అంత సులభం కాదని ఇషాన్ తెలిపాడు. ఇలాంటి పరిస్థితుల్లో కనీసం 150 పరుగులు చేస్తే సురక్షితంగా ఉంటామని ముందే అంచనా వేసినట్లు చెప్పాడు. ఒక బ్యాటర్ క్రీజులో కుదురుకుంటే చివరి వరకు ఉండి భారీ స్కోరు చేయాలన్నది జట్టు ప్రణాళికగా ఉందని వివరించాడు. "ఇలాంటి పిచ్‌లపై వ్యక్తిగత లక్ష్యాల కంటే జట్టు అవసరాలే ముఖ్యం. పరిస్థితిని గమనిస్తూ చిన్న చిన్న విషయాలపై దృష్టి పెట్టాలి" అని పేర్కొన్నాడు. ఇక శనివారం పాకిస్థాన్‌తో జరగనున్న స్వర్ణ పతక పోరుపై కూడా ఇషాన్ స్పందించాడు. మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచించకుండా ప్రశాంతంగా ఉండాలని, ఆ క్షణాలను ఆస్వాదిస్తూ ఆడాలని జట్టు భావిస్తోందన్నాడు.

జపాన్‌లో లభించిన ఆతిథ్యంపై ఇషాన్ ప్రశంసలు కురిపించాడు. భాష సమస్య ఉన్నప్పటికీ స్థానికులు ఎంతో సహాయం చేశారని చెప్పాడు. భారత అభిమానులు ఎక్కడికి వెళ్లినా మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గెలిచినా ఓడినా తమకు అండగా ఉంటున్న అభిమానులకు ఎప్పటికీ కృతజ్ఞతలు చెబుతామని అన్నాడు.

సాంప్రదాయక అందంతో ఆకట్టుకుంటున్న సీరత్ కపూర్



# విరహంలో నవనీతం.. అదొక్కటే తపన!



సోషల్ మీడియా సంచలనం, ప్రముఖ నటి అవ్‌నీత్ కౌర్ మరోసారి తన అద్భుతమైన ఫ్యాషన్ లుక్‌తో అభిమానులను కట్టిపడేశారు. ప్రస్తుతం లండన్‌లో ఉన్న ఈ బ్యూటీ తన స్టైలిష్ అప్పియరెన్స్‌తో గ్లోబల్ లెవెల్‌లో ట్రెండ్ సెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు కొత్త ఫ్యాషన్ ట్రెండ్స్‌ను పరిచయం చేస్తూ యువతను ఆకట్టుకునే అవ్‌నీత్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతున్నాయి.

-రెడ్ కార్పెట్ రెడీ- అనే క్యాప్షన్‌తో నవ్‌నీత్ పోస్ట్ చేసిన ఫోటోలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ప్రసిద్ధ ఫోటోగ్రాఫర్ రోహిత్ యూకే కెమెరాలో బంధించిన ఈ ఫొటోల్లో యంగ్ బ్యూటీ ఎంతో గ్లామరస్‌గా కనిపిస్తున్నారు. అద్భుతమైన డిజైన్ కలిగిన ఎర్రటి గౌన్‌లో రాజసంలా మెరుస్తూ.. అందరి దృష్టిని తన వైపునకు తిప్పుకున్నారు. ఈ పోస్ట్ చూసిన అభిమానులు, ఫాలోవర్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఆమెను -లాల్ పారీ-, -రెడ్ వెల్వెట్ గర్ల్- అంటూ ఎంతో ప్రేమగా కొనియాడుతున్నారు. --ఈ స్థాయి అందం చూడటానికి రెండు కళ్లు చాలవు-- అంటూ, కొందరైతే --ఈ హాట్‌నెస్ చూస్తుంటే ఒక వార్నింగ్ ఇవ్వాల్సిందేమో-- అంటూ సరదాగా కామెంట్లు పెడుతున్నారు. కేవలం ధరించిన దుస్తులే కాకుండా... విదేశీ గడ్డపై నవ్‌నీత్ ఆత్మవిశ్వాసం, రాజసమైన నడక అందరినీ ఆకట్టుకుంటున్నాయి. అభిమాన పేజీలు ఈ లుక్‌ను ఒక ఫ్యాషన్ ఎడిటోరియల్‌తో పోల్చాయి. లండన్ వీధుల్లో ఆమె ఇస్తున్న ఈ అదిరిపోయే -సర్వ్-కు అభిమానులు ఫిదా అవుతున్నారు.

ఓవరాల్ గా అవ్‌నీత్ కౌర్ తన లేటెస్ట్ రెడ్ కార్పెట్ లుక్‌తో మరోసారి ఫ్యాషన్ ఐకాన్‌గా నిరూపించుకున్నారు. గ్లోబల్ స్థాయిలో తనదైన ముద్ర వేస్తూ.. ప్రతి పోస్ట్‌తోనూ యువతలో క్రేజ్ పెంచుకుంటూ దూసుకుపోతున్నారు. ఈ బ్యూటిఫుల్ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.



రాశీ ఖన్నా అప్రయత్న మైన ఆకర్షణను నిర్వ చించింది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965